నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శుక్రవారం
28 జూన్ 2024
పేజీలు 8

ప్రకాశం
బాపట్ల

# ప్రకాశం అభివృద్ధికి కృషి చేస్తా



### ప్రజల సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత


### అర్హులందరికి సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక చర్యలు

### జిల్లాలో తాగునీటి సమస్యను పరిష్కరించేలా చర్యలు

### వెలిగొండ ప్రాజెక్టు పూర్తికి ప్రత్యేక దృష్టి సారిస్తా

### జిల్లా కలెక్టర్‌గా ఏ.తమీమ్ అన్సారియా బాధ్యతల స్వీకరణ

### పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపిన జిల్లా అధికారులు, ఉద్యోగులు, ఉద్యోగ సంఘ నేతలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి ముఖ్యంగా 'మీకోసం' అర్జీలను సకాలంలో సహేతుకంగా పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యం ఇస్తామని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. శ్రీకాకుళం మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తూ పదోన్నతిపై ప్రకాశం జిల్లాకు 38వ కలెక్టర్‌గా నియమితులైన ఆమె గురువారం ఉదయం ప్రకాశం భవనంలో బాధ్యతలు స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, ఎస్పీ గరుణ్ సుమీత్ సునీల్, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, ఒంగోలు, కనిగిరి ఆర్.డి.ఓలు జి.వి సుబ్బారెడ్డి, జాన్ ఇర్విన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్‌లోని పలు సెక్షన్ల సూపరింటెండెంట్లు, సిబ్బంది ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి పనులు, ముఖ్యంగా వెలిగొండ ప్రాజెక్ట్‌లను వేగంగా పూర్తిచేసేలా ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. జిల్లాలో ఉన్న త్రాగునీరు, ఇతర సమస్యల గురించి క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా అవగాహన పెంచుకొని జిల్లా స్థాయిలో పరిష్కరించగలిగినవి పరిష్కరిస్తూ, మిగతావి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి శాశ్వత పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. అదే విధంగా విద్య, వైద్యం, పారిశుద్ధ్యం, నైపుణ్యాభివృద్ధి, మహిళా సాధికారత కోసం ప్రత్యేక శ్రద్ధ పెడతామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసి ప్రజలు, ప్రజా ప్రతినిధుల సహకారంతో జిల్లాను అన్ని రంగాలలో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషిచేస్తానని మిగతా 3లో



## 29న మాగుంట ఒంగోలుకు రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల 29న ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒంగోలు నగరానికి రానున్నట్లు మాగుంట కార్యాలయం నుంచి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 8 ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10.30 ఒంగోలులో దక్షిణ బైపాస్ సెంటర్ దగ్గరలోని పాత జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరుగు జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం ఒంటి గంటకు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

## కొప్పుల శ్వేతకు మంత్రి గొట్టిపాటి అభినందనలు

సూర్యప్రతినిధి, ఒంగోలు



విజయవాడ/బీఈడీ, బీఈడీ (స్పెషల్) కోర్సులలో ప్రవేశాల కోసం నిర్వహించిన ఏపీ ఎడ్సెట్ పరీక్ష ఫలితాలు నేడు విడుదల కావడంతో కొరిశపాడు మండలం పి.గుడిపాడు గ్రామానికి చెందిన కొప్పుల శ్వేత రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ కొప్పుల శ్వేతకు అభినందనలు తెలియజేశారు. అలాగే శ్వేతను ఆదర్శంగా తీసుకొని నేటి యువత చదువులో రాణించి పుట్టిన ప్రాంతానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని మంత్రి పేర్కొన్నారు.

## కనిగిరి అభివృద్ధి కోసమే రాజకీయాల్లోకి వచ్చా: ఎమ్మెల్యే ఉగ్ర



5 లో...



4 లో...

## కందుకూరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుకుందాం

### అధికారులు, నాయకులు సమన్వయంతో పనిచేయాలి: ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

# ఇంటి వద్దకే ఫించన్ల పంపిణీ

### గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులదే పూర్తి బాధ్యత


### ఉదయం 6 గంటల నుంచి ఫించన్ల పంపిణీకి ఏర్పాట్లు

### ఒక్కో ఉద్యోగికి 50 గృహాల కేటాయింపు

### అవసరం మేరకు ఇతర శాఖల ఉద్యోగులకు పురమాయింపు

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పథకం అమల్లో బాగంగా నూతన ప్రభుత్వం పెంచిన సామాజిక భద్రతా ఫించన్లను జూలై 1 ఫించనుదారుల ఇంటి వద్దే పంపిణీకి పటిష్టమైన ఏర్పాట్లను చేస్తోంది. ఇప్పటికే అన్ని జిల్లాల కలెక్టర్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. పెంచిన ఫించన్లను ఒక్కరోజులోనే గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులతో పంపిణీ చేయించాలనే నిర్ణయం తీసుకున్నారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అనుసరించాల్సిన విధి విధానాలను వివరించారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఒకటవ కేటగిరీలోని వృద్ధులు, వితంతువులు తదితర 11 ఉప కేటగిరీలకు చెందిన వారి ఫించను సొమ్మును



రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచిన నేపథ్యంలో జూలై 1న రూ.4 వేలతో పాటు ఏప్రిల్, మే, జూన్‌లకు సంబంధించి పెరిగి ఫించను సొమ్ము నెలకు వెయ్యి చొప్పున మూడు మాసాల ఎరియర్స్ కలుపుకుని మొత్తం రూ.7,000/-లను పంపిణీ చేయాలని ఆదేశించారు. రెండో కేటగిరీలోని పాక్షిక దివ్యాంగులకు రూ.3 వేల నుంచి రూ.6 వేలకు, మూడో కేటగిరీలోని పూర్తిస్థాయి దివ్యాంగులకు రూ.5 వేల నుండి రూ.15 వేలకు, నాల్గో కేటగిరీలోని కిడ్నీ, తలసేమియా వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి రూ.5 వేల నుండి 10 వేలకు ఫించను సొమ్ము పెంచిన విధంగా పంపిణీ మిగతా 3లో

## మొక్కులు తీర్చుకొన్న వెంకటశివనాగిరెడ్డి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పాతనందయపాలెం తెలుగుదేశం పార్టీ టీడీపీ నాయకులు కుంచాల వెంకటశివనాగిరెడ్డి వేగేశన నరేంద్రవర్మరాజు అత్యధిక మెజారిటీతో గెలవాలని గ్రామంలోని శ్రీ అభయాంజనేయస్వామికి మొక్కుకున్నారు. ఈ నేపథ్యంలో గురువారం శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు సమక్షంలో వెంకటశివనాగిరెడ్డి, కార్యకర్తలు 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కుబడి చెల్లించారు. ముందుగా నరేంద్రవర్మరాజుకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. శ్రీ అభయాంజనేయ స్వామికి పూజల అనంతరం శాలువతో ఘనంగా సత్కరించి నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ మండల అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, నక్కల వెంకటస్వామి, ఎం.బుల్లియ్య గ్రామస్తులు కుంచాల వెంకటశివనాగిరెడ్డి, తంత్రి సుధాకుమార్,రావి గోవింద రెడ్డి, శ్రీనివాస రెడ్డి, మరుప్రోలు గోపి రెడ్డి, పోతురాజు మధు, పులిచర్ల నరేంద్రరెడ్డి ,రావి సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా ఎస్పీ



బాపట్ల మేజర్ న్యూస్: జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పిలుపునిచ్చారు. జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికారి సంస్థల ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టులలో జూన్ 29న శనివారం నాడు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. లోక్ అదాలత్ లో రాజీ చేయదగిన క్రిమినల్, సివిల్ వివాదాలు, రోడ్డు ప్రమాదాలు, కుటుంబ తగాదాలకు సంబంధించిన కేసులలో కోర్టు వారు ఇచ్చిన నివేదిక, జిల్లా పరిధిలోని పోలీసు స్టేషన్ లలో నమోదైన కేసుల ప్రకారం రాజీ పడటానికి అవకాశం ఉన్న కేసులలో కక్షిదారులకు నోటీసులు జారీ చేయాలన్నారు. ఇరు పక్షాల వారికి కౌన్సిలింగ్ నిర్వహించి, జాతీయ లోక్ అదాలత్ గురించి అవగాహన కల్పించి వారి సమ్మతితో కేసులు పరిష్కరించాలని తెలిపారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. నోటీసులు అందిన కక్షిదారులు వారి కేసులను జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ మార్గంలో పరిష్కరించుకునేందుకు ముందుకు రావాలని తెలిపారు. ప్రస్తుతం జరగనున్న జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమంలో అనేక కేసులలో రాజీపడే అవకాశంవున్నదని, కేసులు రాజీ ద్వారా పరిష్కరించుకుంటే కోర్టుల చుట్టూ ఏళ్ల తరబడి తిరిగే శ్రమ, సమయం తగ్గుతుందని, డబ్బు ఆదా అవుతుందని, సత్వర పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఇరు పక్షాల మధ్య స్నేహపూరిత సంబంధాలు ఉంటాయన్నారు. ఇప్పటికే జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసి జాతీయ లోక్ అదాలత్ గురించి కక్షిదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఇలాంటి ప్రాముఖ్యత కలిగిన జాతీయ లోక్ అదాలత్ ప్రయోజనాలను ప్రతి ఒక్కరూ తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు.

## లోక్‌సభ స్పీకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన బాపట్ల ఎంపీ



బాపట్ల మేజర్‌న్యూస్: లోక్సభ నూతన స్పీకర్ గా ఓం బిర్లా మరోసారి ఎన్నికయ్యారు. మూజువాణి ఓటుతో ఇండియా కూటమి అభ్యర్థి కే సురేష్ పై విజయం సాధించారు. నూతనంగా ఎన్నికైన పార్లమెంట్ సభ్యులు చేత ప్రొటెమ్ స్పీకర్‌గా ప్రమాణ స్వీకారం చేపించిన అనంతరం స్పీకర్ ఎన్నిక చేపట్టారు. స్పీకర్‌గా ఓం బిర్లాను ప్రతిపాదిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పలువురు ఎన్ డి ఏ ఎంపీలు బలపరిచారు. స్పీకర్ ఎన్నిక ప్రక్రియ ప్రారంభించగా మోజు వాణి ఓటుతో ఓం బిర్లాను ఎన్నుకున్నారు. వరుసగా రెండుసార్లు స్పీకర్‌గా ఎన్నికైన సందర్భంగా బాపట్ల ఎంపీ స్పీకర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

## చిరుధాన్యాల సాగుపై మక్కువ చూపాలి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ఖరీఫ్‌లో రైతులు చిరుధాన్యాల సాగుపై మక్కువ చూపాలని బాపట్ల ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ జె రాధాకృష్ణ,డాక్టర్ ఎం ఉషారాణి లు సూచించారు. బుధవారం వేమూరు మండలంలోని వరహాపురం గ్రామంలో చిరుధాన్యాల సాగు పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ బాల మురళి నాయక్ అధ్యక్షతన జరిగినఈ సదస్సులో వారు మాట్లాడుతూ చిరుధాన్యాల సాగు రైతులకు లాభసాటిగా ఉంటుందన్నారు. చిరుధాన్యాలు మానవుని ఆహారంలో భాగంగా ఉన్నాయని వారు గుర్తు చేశారు. సమావేశంలో డిఆర్సి విజయనిర్మల,వ్యవసాయ అధికారి సునీత,రైతులు ఏఈవోలు పాల్గొన్నారు.

## ఎస్సై శ్యామలాదేవిని సన్మానించిన తిరువీధుల



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల రూరల్ పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో యానాది హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర టిడిపి పార్టీ నాయకులు తిరువీధుల శంకర్ ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీస్‌శాఖలో కానిస్టేబుల్ గా చేరి అంచెలంచెలుగా పదోన్నతి పొంది, ఇదే రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తూ, ఇదే రూరల్ పోలీస్‌స్టేషన్‌కు ఎస్సైగా పదోన్నతి పొంది బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శాలువా, పుష్పగుచ్ఛాలతో సన్మా నించి, లక్ష్మీ దేవి అమ్మవారి ఫోటోను బహుకరించారు. కార్యక్రమంలో పులిపాటి రమేష్, ముత్యాల రామకృష్ణ, గేర రమేష్, కట్టా ఆనంద్, బండి కిషోర్ పాల్గొని సన్మానించారు.

## జ్యుయాలరి షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే వేగేశన



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రిన్స్ జ్యుయాలరీ షాపును బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు గురువారం ప్రారంభించారు. జ్యుయాలరీ షాప్ యజమాని షేక్ జిలాని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే నరేంద్ర వర్మకు ఘన స్వాగతం పలికారు. రిబ్బన్ కటింగ్ చేసి షాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ మండల అధ్యక్షులు భూపతి రావు,బాపట్ల పార్లమెంటరీ ఉపాధ్యక్షులు వెంకటస్వామి, మాజీ జెడ్పిటిసి గంపుల కన్నయ్య, కర్లపాలెం ఉప సర్పంచ్ పఠాన్, టీడీపీ నాయకులు బెజ్జం వెంకటేశ్వర్లు, కట్టా సుజాత, దొప్పలపూడి రాజశేఖర్, గఫూర్, ఎం.బుల్లియ్య, కరీముల్లాఖాన్, కర్లపాలెం ఎస్సి సెల్ దాస్, అంగలకుదురు ప్రకాష్‌రావు, పఠాన్ కరీముల్లా, వసంత రెడ్డి,ఆట్ల సంజీవ రెడ్డి మండల టీడీపీ నాయకులు, జనసేన మండల ఉపాధ్యక్షులు సురేంద్ర తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆటో పాయింట్ బోర్డులో ఏర్పాటుకు అనుమతులకై కార్మిక శక్తి ఆటో యూనియన్ వినతి



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: ఆర్టీసీ బస్సు సౌకర్యం లేని మారుమూల గ్రామాలకు ప్రయాణికులను చేర్చే ఆటోలు నిలుపుకునేందుకు పట్టణంలో ఆటో పాయింట్లకు బోర్డుల సౌకర్యం కల్పించాలని కార్మిక శక్తి ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు గొలపల పూర్ణచంద్రరావు కోరారు. గురువారం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, పట్టణ పోలీసులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గంలో ఆర్టీసీ బస్సు సౌకర్యం లేని నర్సాయపాలెం, జమ్ముల పాలెం, జిల్లెళ్ళ మూడి, కంకటపాలెం, చెరుకూరు, దేవినూతల, పిన్నిబోయినవారి పాలెం గ్రామాలకు గత 20 ఏళ్లుగా బాపట్ల పట్టణం నుండి ఆయా గ్రామాలకు ప్రయాణికులను చేరవేస్తూ అనేకమంది ఆటో కార్మికులు ఉపాధి పొందుతున్నారు. గ్రామాల వారీగా ఆయా ప్రాంతాలకు వెళ్లే ఆటో పాయింట్లు బోర్డులను తిరిగి ఏర్పాటుచేసుకునే విధంగా అనుమతి ఇవ్వాలని ఆయన కోరారు. ఇదిలా ఉండగా రహదారి విస్తరణ జరిగిన నేపథ్యంలో ఆటో పాయింట్ బోర్డులు ఏర్పాటు చేసు కునేందుకు కొంతమంది వ్యాపారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారన్నారు ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న ఈసమస్యను సానుకూలంగా పరిష్కరించి ఆటో పాయింట్ బోర్డులను ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని అధికారులకు అందజేసిన వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో యూనియన్ నాయకులు కె. కోటేశ్వర రావు, మార్పు తిరుపతయ్య, ఎం.గోపి, ఎస్.కె.మౌలాలి, కే.సీయోను, జి.జాన్, పి.ఆదాం, షేక్ మహబూబ్ బాషా, ఖాజావలి,ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

## ప్రతి ఆరు నెలలకు రక్తదానం చేయొచ్చు




బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పట్టణ సిఐటియు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం గురువారం స్థానిక సిఐటియు కార్యాలయంలో సిఐటియు బాపట్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. ఈ శిబిరం సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ రక్తదానం వల్ల అనేక మందిని ప్రాణాపాయం నుండి కాపాడవచ్చని ఆ రక్తదానం చేయుట వల్ల ఆరోగ్యానికి మంచిదని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని అన్నారు, సిఐటియు కార్మిక వర్గ సమస్యలతో పాటు సమాజ శ్రేయస్సు కూడా పాటుపడుతుందని సిఐటియు ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు శాయశక్తుల ఆ కార్యక్రమంలో పాల్గొంటుందని అన్నారు.ఈ సందర్భంగా అనేకమంది సిఐటియు కార్యకర్తలు రక్తదానం చేశారు.బాపట్ల ప్రభుత్వ వైద్యశాల నుంచి విచ్చేసిన సిబ్బంది రక్తాన్ని సేకరించి బ్లడ్ బ్యాంకు తరలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కే శరత్, బాపట్ల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఓ.లక్ష్మణ్ ,జె శామ్యూల్, రాజా, చిన్ని, మురళి, ఐద్వా నాయకులు టి సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్:పార్టీ కోసం కష్టపడిన నాయకులను, కార్యకర్తలను, తెలుగుదేశం ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని అడవులదీవి తెలుగుదేశం ఎంపీటీసీ మోకా రాజేష్ కన్నా అన్నారు. అడవులు దీవి పంచాయతీ మోకా వారి పాలెం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలైన యేమినేనికోటేశ్వరరావు, మోకా రమణ ఇరువురి గృహాలు ప్రమాదవశాత్తు బుధవారం రాత్రి అగ్ని పమాదంలో పూర్తిగా ఖాళీ కట్టుబట్టలతో కుటుంబం బయటపడ్డారు ఈ సమాచారం తెలుసుకున్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలకు 10,000 నగదు నిత్యవసర సరుకులు ఎంపీటీసీ రాజేష్ ఖన్నా చేతుల మీదగా బాధితులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సహాయాన్ని త్వరగా వచ్చేలా కృషి చేస్తామని బాధితులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మోకా ఏడుకొండలు, యేమినేనినాగలక్ష్మి, బడుగు వాసు, శరత్, శ్రీను, కాకయ్య తదితరులు ఉన్నారు.







# ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా తమీమ్ అన్సారియా బాధ్యతలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా నూతన కలెక్టర్‌గా ఏ. తమీమ్ అన్సారియా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జిల్లాఉన్నతాధికారులు, ఉద్యోగులు, ఉద్యోగసంఘ నేతలు, ప్రజా సంఘాలు, జర్నలిస్టు సంఘాల నేతలు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

**ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం....**

ప్రభుత్వ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతన కలెక్టర్‌ను మర్యాదపూర్వంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి వరకుమార్, మసూద్ అలీ, టౌన్ అధ్యక్షులు రంగారెడ్డి, కాట్రగడ్డ మానస, కాట్రగడ్డ శ్రీదేవి, శ్రీనివాసులు, సురేష్, ఇతర సభ్యులు ఉన్నారు.

**ఏపి ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం..**

ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈదర విజయ భాను ఆధ్వర్యంలో సభ్యులు నూతన జిల్లా కలెక్టర్‌ను కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దళిత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సహాయం చెయ్యాలని కలెక్టర్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఈదర విజయ భానుతో పాటు ప్రకాశం

## పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపిన ఉద్యోగ, దళిత, ప్రజా సంఘాల నేతలు

జిల్లా అధ్యక్షులు జూపల్లి రాజు, కరవాది అనిల్, క్రాంతికుమార్, రాంబాబు, కొలకలూరి అభిషేకం, తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా రెవెన్యూ అసోసియేషన్, జేఏసి అమరావతి....**

జిల్లా రెవెన్యూ అసోసియేషన్ కమిటి, ఏపి జేఏసి అమరావతి కమిటీ ఆధ్వర్యంలో నూతన జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా రెవిన్యూ అసోసియేషన్ అధ్యక్షులు, ఏపీ జెఏసి అమరావతి చైర్మన్ ఆర్.వి.ఎస్. కృష్ణమోహన్ ఆధ్వర్యంలో కలెక్టర్‌ని కలిసిన వారు ఏపీ జెఏసి అమరావతి జిల్లా ప్రధాన కార్యదర్శి కె. వెంకటేశ్వర్ రెడ్డి, రెవెన్యూ అసోసియేషన్, జిల్లా కోశాధికారి జె. దానియేలు, కలెక్టరేట్ అధ్యక్షులు ఊతుకోలు శ్రీనివాసరావు, కలెక్టరేట్ కార్యదర్శి, వెంకటేశ్వరరాజు, ఏపిజేఏసి మహిళా విభాగం అధ్యక్షురాలు జయలక్ష్మి, జిల్లా డ్రైవర్ల సంఘం అధ్యక్షులు ప్రసన్నాంజనేయ కుమార్, గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల సంఘం ఆంజనేయులు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం కోమటికుంట వెంకటేశ్వర్లు, గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ఎలిసా తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్ర మాల మహానాడు....**

రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు బిళ్ల చెన్నయ్య నూతన జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాకు పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. చెన్నయ్యతో పాటు సంఘం, జిల్లా నేతలు ఉన్నారు.

**రాష్ట్ర మాదిగ సంక్షేమ పోరాట సమితి....**

మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ నూతన బాధ్యతలు చేపట్టిన కలెక్టర్‌ను కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. దళిత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేయాలని కోరారు. సుజన్ మాదిగతో పాటు సంఘం నేతలు ఉన్నారు.



## హై వెండ్‌లో మామిడి దినోత్సవ వేడుకలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్:మామిడిలో పోషకాలు శరీరం యొక్క రోగ నిరోధక వ్యవస్థకు మద్దతు నిస్తాయని హై వెండ్ హైస్కూల్ డైరెక్టర్ పెదమల్లు చాందిని అన్నారు.కర్లపాలెం లోని హై వెండ్ హైస్కూల్ లో నర్సరీ నుంచి 1 తరగతి వరకు చదివే చిన్నారులతో గురువారం ఘనంగా మామిడి దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మామిడి విశిష్టత, ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అకడమిక్ ఇంచార్జి లక్ష్మీ ప్రసన్న అవగాహన కల్పించారు.ఛార్ట్ ద్వారా మామిడి చిత్రాలను తయారు చేసి ప్రదర్శన నిర్వహించారు. బంగినపల్లి ,రసాలు ,ఇమామ్ పసంద తదితర మామిడి పండ్ల ప్రదర్శన చేశారు.మామిడిలో విటమిన్ సి 50 శాతం, విటమిన్ ఎ 8 శాతం ,విటమిన్ బి 6 నుంచి 8 శాతం పోషకాలను మామిడి అందిస్తుందని ఎం డి సాయి మహేంద్రబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వెంకటజ్యోతి, మేనేజింగ్ డైరెక్టర్ సాయిమహేంద్రబాబు,అకడమిక్ ఇంచార్జి లక్ష్మీ ప్రసన్న, ఉపాధ్యాయులు నేహా సుమలత ,రజియా, రమణ, ద్వారక రాణి, హిమ బిందు, అనూష తదితరులు పాల్గొన్నారు

## ఇంటి వద్దకే ఫించన్ల పంపిణీ

**మొదటి పేజీ తరువాయి** చేయాలని సూచించారు. మిగిలిన ఐదో కేటగిరీలోని వారికి గతంలో మాదిరి ఎటువంటి మార్పు లేకుండా యాధావిధిగా ఫించను సొమ్మును పంపిణీ చేయాల్సి ఉందని ఆదేశాలిచ్చారు. ఇళ్ల వద్ద నగదు రూపేణా పంపిణీ చేయాల్సిన ఫించను సొమ్మును శనివారం నాడే సంబంధిత బ్యాంకు బ్రాంచ్‌ల నుండి డ్రా చేసుకుని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. జూలై 1న ఉదయం 6.00 గంటల నుండి ఫించనుదార్ల ఇంటి వద్దే ఫించను సొమ్మును పంపిణీ చేసేందుకు గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులతో పాటు అవసరం మేరకు ఇతర శాఖ ఉద్యోగుల సేవలను వినియోగించుకోవాలన్నారు. ఒక్కొక్క ఉద్యోగికి 50 గృహాలు చొప్పున ఫించన్ల పంపిణీ కార్యక్రమాన్ని అప్పగించే విధంగా క్లస్టర్ల వారీగా మ్యాపింగ్ కార్యక్రమాన్ని శుక్రవారం కల్లా పూర్తి చేయాలన్నారు. సాధ్యమైనంత మేర ఒకరోజు ఈ ఫించన్ల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని, అనివార్య కారణాల వల్ల ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే రెండోరోజు కూడా ఈ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించనున్నారు. ఆధార్ బయోమెట్రిక్, ఫేషియల్, ఐరిష్, ఆర్బిఐఎస్ అథంటికేషన్ ఆధారంగానే ఫించను సొమ్మును పంపిణీ చేయాలని, పెన్షన్ డిస్ట్రిబ్యూషన్ సర్టిఫికేటును కూడా జారీ చేయాలని ఆదేశించారు. ఫించన్ల పంపిణిలో ప్రభుత్వానికి ఎటువంటి మాట రాకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## స్వయం ఉపాధి ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి



కనిగిరి, మేజర్‌న్యూస్: స్వయం ఉపాధి ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో జనని చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. జనని చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మహిళలకు 100 రోజులు పాటు కుట్టు మిషన్లు పై శిక్షణ ఇచ్చారు. స్థానిక అమరావతి గ్రౌండ్‌లో గురువారం కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 80 మంది మహిళలకు మాజీ కౌన్సిలర్ బొగ్గవరపు శ్రీలత సద్గురు మూర్తి సహకారంతో కుట్టు మిషన్లు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ కుట్టు శిక్షణలో నేర్చుకున్న మెళుకువలు ద్వారా మహిళలు ఇంటి అవసరాలకే కాకుండా వ్యాపార దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా కుట్టు మిషన్లు సమకూర్చిన బొగ్గవరపు శ్రీలత సద్గురు మూర్తిలను అభినందించారు . ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళలు కరణం అరుణ, షేక్ వాజిదా, కరీమున్నీసా, పార్వతి, దొరసానమ్మ, కోట సుధారాణి, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్ అసోసియేషన్ ఎమ్మెల్యేకు ఆత్మీయ సన్మానం



బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల పట్టణం కమ్మ కళ్యాణ మండపంలో నల్లమిల్లి శ్రీను ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బీజేపీ నాయకులు రైస్ మిల్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన ఇంటింటి ధర్మ ప్రచారం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఇంటింటి ధర్మ ప్రచార కార్యక్రమం బాపట్ల జిల్లా లో విజయవంతంగా నిర్వహించి ముగించటం జరిగిందని జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు తెలియజేశారు. గురువారం భట్టిప్రోలు మండలం వెల్లటూరులో ఇంటింటి ధర్మ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. హిందువులలో హిందూ ధర్మ గొప్పతనాన్ని తెలియజేయడం మతం మారకుండా చూడడం లక్ష్యంగా ఇంటింటి ధర్మ ప్రచార కార్యక్రమం సాగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా దేవాలయాల ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ, పరియోజన ప్రముఖ్ పడమట వెంకటేశ్వరరావు,రేపల్లె ఖండ్ సంయోజక్ క్రాప రవికుమార్,ధర్మ ప్రచారకులు చింతల మురళీకృష్ణ, అక్కల సుబ్బారెడ్డి,కన్నీనర్లు వెల్పూరి శ్రీనివాసరావు,పేరం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆనంద బాబును సన్మానించిన డీలర్లు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల ప్రభుత్వ రేషన్ డీలర్లు గురువారం వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబును కలిసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు ఆనందబాబుకు తమ సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని 15 గ్రామాలకు చెందిన డీలర్లు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలి : గుజ్జుల బాలిరెడ్డి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో అర్జీ ఇవ్వడం జరిగింది. సందర్భంగా గుజ్జుల బాలిరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ స్వామినాథన్ కమిటి సిఫారసులను అమలు చేయాలని కనీస మద్దతుధరలకు పార్లమెంట్‌లో చట్టం చేయాలని కోరారు. అలానే రైతుకు నెలకు పదివేల రూపాయలు చొప్పున పెన్షన్ ఇవ్వాలని, ట్రాక్టర్లకు డీజిల్ 50శాతం రాయితీపై అందించాలని డిమాండ్ చేశారు.

## ప్రకాశం అభివృద్ధికి కృషి చేస్తా





**మొదటి పేజీ తరువాయి** ఆమె చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి వారికి అన్ని వేళలా అందుబాటులో ఉంటానని చెప్పారు. ఏ.తమీమ్ అన్సారియా కలెక్టర్ బాధ్యతలు స్వీకరిస్తున్న సమయంలో ఆమె భర్త శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్, కుటుంబ సభ్యులు కూడా ఉన్నారు. కాగా బుధవారం రాత్రి ఒంగోలు ఎన్.ఎస్.పి గెస్ట్‌హౌస్‌కు వచ్చిన వీరికి ఇంఛార్జి డి.ఆర్.ఓ విశ్వేశ్వర రావు, ఒంగోలు ఆర్.డి.ఓ. జి.వి.సుబ్బారెడ్డి స్వాగతం పలికారు.






# కందుకూరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుకుందాం

- అధికారులు, నాయకులు సమన్వయంతో పనిచేయాలి
- అన్న క్యాంటీన్ పనుల పరిశీలన
- లే అవుట్‌ల విషయంలో నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు
- ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హెచ్చరిక



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరును ఆదర్శ మునిసిపాలిటీగా తీర్చిదిద్దే లక్ష్యంతో అధికారులు, నాయకులు పనిచేయాలని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఇందుకు పట్టణ ప్రజలు కూడా పూర్తిగా సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. గురువారం ఎమ్మెల్యే వివిధ విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి పనులు, సమస్యలపై ముందుగా అధికారులు, నేతలతో చర్చించి, పలు సూచనలు చేశారు.
ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ సహకారంతో, ఆరునెలల లోపు మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించి తక్షణమే ప్రతిపాదనలు తయారు సిద్ధం చేయాలని కమిషనర్ కేవీ కృష్ణారెడ్డికి సూచించారు. లేఅవుట్ల విషయంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అధికారులు వ్యవహరించాలని, ఎవరు అతిక్రమించినా చర్యలు తప్పవని నాగేశ్వరరావు హెచ్చరించారు. ప్రతి లేఅవుట్ లో 30 అడుగుల వెడల్పు ఉండేలా రోడ్లు, చక్కటి డ్రైనేజీ వ్యవస్థ ఉండాలని స్పష్టం చేశారు. అలాగే పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా విషయంలో నిర్లక్ష్యం వహించొద్దని అధికారులకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు సూచించారు. వర్షాకాలం వస్తున్నందున శివారు కాలనీల్లోకి నీరు చేరకుండా ఇప్పటినుంచే చర్యలు మొదలుపెట్టాలని, సైడ్ కాలవలు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టి ఉంటే అలాంటి వాటిని తొలగించాలని అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీకి ఆదాయం పెరిగేటట్లు చూడాలని కోరారు. స్మశానాలలో మౌలిక వసతులు సరిగా లేవని, దహన సంస్కారాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని నాయకులు ప్రస్తావించగా ఎమ్మెల్యే అక్కడి నుంచే మున్సిపల్ శాఖ మంత్రి నారాయణతో ఫోన్లో మాట్లాడారు. ప్రతిపాదనలు తయారు చేసి పంపిస్తే ప్రాధాన్యత క్రమంలో నిధులు విడుదల చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.
అన్నా క్యాంటీన్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే ఇంటూరి.....
అనంతరం మార్కెట్ సెంటర్ లో ఉన్న అన్న క్యాంటీన్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను త్వరగా పూర్తి చేయాలని సూచిస్తూ అతి త్వరలోనే క్యాంటీన్ పునరుద్ధరిస్తామని ఆయన చెప్పారు. క్యాంటీన్ బయట మురుగు కాలవనుంచి దుర్వాసన వస్తున్నందువల్ల, అక్కడ కాలుపై వెంటనే స్లాబ్ వేయాలని కమిషనర్ కు సూచించారు.
కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ఇతర నాయకులు, అధికారులు సమీక్షలో పాల్గొన్నారు.

# ఘనంగా తల్లికి వందనం కార్యక్రమం

పొదిలి, మేజర్ న్యూస్ : బెల్లంకొండ ఫార్మసీ కాలేజీలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు లితల్లికి వందనంలి కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా అమ్మ కోసం ఒక మొక్క అనే పేరుతో బిట్స్ ఫార్మసీ విద్యార్థులు నిర్వహిస్తున్న కార్యక్రమానికి భారతీయ జనతాపార్టీ జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రధాని నరేంద్ర మోడీ తల్లికి వందనం కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిచ్చారన్నారు. సమాజంలో ఉన్న ప్రతి పౌరులు, విద్యాసంస్థలో ఉన్న విద్యార్థులు అమ్మ కోసం ఒక మొక్క అన్న భావంతో విద్యార్థులు, పౌరులు మీ ప్రాంతాల్లో విరివిగా మొక్కలు నాటి మీ నివాస సమీపాలను, మీ ప్రాంతాలను "హరితవనం" గా మార్చు కోవాలన్నారు. ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్



నారపుశెట్టి నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు విరివిగా మొక్కలు నాటి పెంచి పోశించడం వలన పర్యావరణాన్ని పరిరక్షించడంతోపాటు వాతావరణ కాలుష్యం నిర్మూలించడానికి దొహదం చేస్తుందన్నారు. తదుపరి విద్యార్థులు క్యాంపస్ లో మరియు రోడ్డు కు ఇరువైపులా మొక్కలు నాటినారు. అధ్యాపకులు ఝాన్సీ ప్రియానాయుడు,కుమారి హామీద, భార్గవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ని అమలు చేయాలని వినతి



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: రైతులకు సాగు అవసరాల కోసం స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నిబంధనల ప్రకారం పంట రుణాలు ఇవ్వాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరారెడ్డి కోరారు. ఆ మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అదే విధంగా ప్రభుత్వం ప్రకటించిన సాగుసాయం రూ.20వేలు ఈ ఖరీఫ్ నుంచే అందజేయాలన్నారు. కౌలు రైతులకు కూడా పావలావడ్డీపై రుణాలు ఇవ్వాలన్నారు. అదే విధంగా ప్రాజెక్టుల మేజర్, పంటకాలువలు వెంటనే మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఉరితాళ్లలా పరిణమించిన స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని కోరారు. భూసారం పెంచేందుకు ఉపయోగపడే పచ్చిరొట్ట ఎరువులను 90 శాతం రాయితీపై రైతులకు అందజేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ ఉపకరణాల కొనుగోలుకు 50 శాతం రాయితీ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో చెరుకూరి వాసు, పోకూరి వెంకటేశ్వర్లు, ఎన్.లక్ష్మినారాయణ, కనపర్తి ఇర్మియా, కే.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను

## - ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శామీరపాలెంలో శ్రీ శ్రీ హజరత్ మహబూబ్ సుభాని 42వ గంధమహోత్సవం, బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరై, పూల చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముందుగా గ్రామస్తులు నాగేశ్వరరావు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలోహిందూముస్లింల ఐక్యత చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది. ఈ ఆత్మీయ బంధం ఇలాగే కొనసాగాలి. ఇటీవల ఎన్నికల్లో చెడును పారద్రోలి, మంచిని ఆశీర్వదించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టగానే, ఇచ్చిన మాటకు కట్టుబడి 16 వేలకు పైగా టీచర్ పోస్టులతో మెగా డిఎస్సీకి శ్రీకారం చుట్టారు. అలాగే పాస్ పుస్తకాలపై జగన్ ఫోటో లేకుండా చేశారు. పిల్లల భవిష్యత్తు, అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఎమ్మెల్యేగా సేవచేసే అవకాశం కల్పించిన ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నాపై మీరు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. 24 గంటలు ప్రజల కోసం కష్టపడతాను అని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, షేక్ షరీఫ్, మునీర్, సుభాని, కాలేషా, మహబూబ్ బాషా, పువ్వాడి రామ్మూర్తి, ముప్పరాజు కృష్ణారావు, తల్లపనేని రవి, కంద్రా మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ చేతుల మీదుగా ప్రశాంసా పత్రం పొందిన హెడ్ కానిస్టేబుల్ మురళి



కొనకనమిట్ల, మేజర్ న్యూస్ :సార్వత్రిక ఎన్నికల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించినందుకు గాను జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ చేతుల మీదుగా గురువారం ప్రశంసా పత్రం ను కొనకనమిట్ల పోలీస్ స్టేషన్ పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ బండి మురళి పొందారు.విధులు సమర్థవంతంగా నిర్వహించినందుకు అభినందనలు తెలిపినట్లు కానిస్టేబుల్ మురళికృష్ణ చెప్పారు.పొదిలి వాస్తవ్యులు బండి మురళీ కృష్ణ ప్రశాంసా పత్రం పొందటం పట్ల ఎస్సై మాధవరావు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీగిరి ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు జ్వాలా రామారావు అస్తమయం



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు జ్వాలా రామారావు (78) గురువారం ఉదయం హైదరాబాద్‌లోని స్వగృహంలో పరమపదించారు. శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం విషయంతో పాటు ఆర్జిత సేవల ధర్మకర్తగా ఆలయాభివృద్ధికి జ్వాలా రామారావు విశేష సేవలందించారు. ఆలూరు జ్వాలా రామారావు మృతి తీరని లోటని శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్య నిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు ,ఆలూరు లక్ష్మి కుమారి లతోపాటు ఆలూరు జై శంకర్, శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ రాజీవ్, ,శ్రీగిరి దేవస్థానం అర్చకులు, వేద పండితులు, దేవస్థానం సిబ్బంది, పలు రంగాల ప్రముఖులు ఆలూరు జ్వాలా రామారావు మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేసారు. ఆలూరు జ్వాలా రామారావు అంత్యక్రియలు శుక్రవారం హైదరాబాదులో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

# అమరావతిలో ఘంటసాల భారీ విగ్రహం ఏర్పాటు చేయాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి ప్రచార కార్యక్రమంలో భాగంగా ఒంగోలులోని సివియన్ రీడింగ్ రూమ్‌లో (ఒంగోలులోని రంగ భూమి కళాకారుల సంఘ కార్యాలయము) నవ్యాంధ్ర రాజధాని అమరావతి ఘంటసాల విగ్రహ సాధన కమిటీ ప్రకాశం జిల్లా కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సమావేశానికి ఒంగోలులోని రంగ భూమి కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి అంగలకుర్తి ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ నవ్యాంధ్ర రాజధాని అమరావతికి ఘంటసాల భారీ విగ్రహం ఏర్పాటు చేయటం వలన అంతర్జాతీయ



ఖ్యాతి వస్తుందన్నారు. ఎన్టీఆర్ పద్మశ్రీ ఘంటసాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారతరత్న ప్రకటించాలని, హైదరాబాదులో ట్యాంక్ బండ నిర్మించిన విధంగా రాజధాని అమరావతి కృష్ణా నదికి ఇరువైపులా తెలుగు జాతి కీర్తింపబడిన ప్రముఖ సాహితీవేత్తలు, రచయితలు, కళాకారులు, మేధావుల విగ్రహాలను ఏర్పాటు చేసి అంతర్జాతీయ పర్యాటక రంగంగా అభివృద్ధి చేయాలని కోట వెంకటేశ్వర రెడ్డి నూతన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల విగ్రహ సాధన కమిటీ ఒంగోలు శాఖ కన్వీనర్ ఎస్‌కే బాబు, రంగభూమి కోశాధికారి కే.సుబ్బయ్య, ఘంటసాల గాయని గాయకులు యు.కోటేశ్వరావు, లక్ష్మి తులసి, నిర్మలమ్మ, యశోద కృష్ణ రంగారెడ్డి, హనుమంతరావు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



# కనిగిరి ప్రాంత అభివృద్ధికి రాజకీయాల్లోకి వచ్చా

## పట్టణ అభివృద్ధికి రూ.75 కోట్లతో ప్రణాళిక

### ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: తాను ఎప్పుడూ రాజకీయం కోసం ఎన్నికల్లో పోటీ చేయలేదని వెనుకబడ్డ కనిగిరి ప్రాంతం అభివృద్ధి చేయాలనే సంకల్పంతో పోటీ చేసానే తప్పా ఒక పార్టీ కోసమో ఎమ్మెల్యే కోసం కాదని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. తనకన్నా ఇంకా అభివృద్ధి చేసే వాళ్ళు ఉంటే వారికే ఓటు వేయాలని చెప్తుంటానని కనిగిరి ప్రాంతం అభువృద్దే తనకు ముఖ్యమని చెప్పారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ హాలులో ఎక్స్ అఫీషియో సభ్యునిగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రమాణ స్వీకారం చేసారు .ముందుగా స్వాతంత్ర్య సమరయోధులు జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మామిడి మొక్కను నాటారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ టివి రంగారావు ఎమ్మెల్యే చేత ప్రమాణం చేయించారు. మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు మున్సిపల్ పాలకవర్గం పుష్ప గుచ్చాలు అందజేసి శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ కనిగిరి పట్టణాన్ని 75 కోట్లతో ప్రాణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలని అందరం సమిష్టిగా పనిచేసి పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. ఇంటింటికీ నీటి కుళాయి, డ్రైనేజి, రహదారులు, వీధిలైట్లు వంటి మౌలిక వసతులు కల్పనకు శక్తివంచన లేకుండా చేస్తానని తెలిపారు. ఈ ప్రాంత రైతుల కోసం పొగాకు బోర్డు ఏర్పాటు చేయించానని అనుమతి లేకుండా ఎక్కువగా పొగాకు సాగుచేశారని బ్లాక్‌లో తక్కువ రేటుకు అమ్ముకొని నష్ట పోవద్దని దీనిపై పొగాకు బోర్డు ఉన్నతాధికారులతో మాట్లాడడం జరిగిందని బోర్డు కొనుగోలు చేసేలా రెండు మూడు రోజుల్లో ఉత్తర్వులు వచ్చే అవకాశం ఉందన్నారు .గత వైకాపా పాలనలో అభివృద్ధిలో కనిగిరి 10 ఏళ్ళు వెనుకబడిందని అన్నారు. కనిగిరిలో ట్రిపుల్ ఐటి క్లాసులు నిర్వహణకు కనిగిరిలో తగినన్ని భవనాలు లేవని వచ్చే ఏడాది క్లాసులు నిర్వహించేలా కృషి చేస్తానని తెలిపారు. కనిగిరి ప్రాంతానికి చెందిన 64 వేల మంది ఒరర్లు జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారని నిమ్జ్ ఏర్పాటు ద్వారా వలసలు నివారణకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ,వైస్ చైర్మన్లు పులి శాంతి, మాణిక్యరావు, వార్డ్ కౌన్సిలర్లు తమ్మనేని సుజాత, రామనబోయిన ప్రశాంతి శ్రీనివాస్, టీడీపి నాయకులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, రాచమళ్ళ శ్రీనివాసులురెడ్డి, షేక్ ఫిరోజ్, తమ్మనేని వెంకటరెడ్డి, వివిఆర్ మనోహరరావు, ఐవి నారాయణ తదితరులు ఉన్నారు.



# అతిసార వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా వైద్యా, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సురేష్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో కురుస్తున్న వర్షాలకు అతిసార వ్యాధి ఎక్కవగా వ్యాప్తి చెందుతుంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ అధికారులు, సిబ్బంది సూచించిన నివారణ పద్ధతులను పాటించాలని కోరారు. శుభ్రమైన, సురక్షితమైన నీటిని త్రాగవలెను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచవలెను. మరగుదొడ్డులను విధిగా ఉపయోగించవలెను భోజనానికి ముందు, మరుగుదొడ్డి వాడిన తరువాత చేతులను శుభ్రముగా చేతులను సబ్బుతో కడుకకోవాలన్నారు. తల్లి పాలు త్రాగే శిశువులకు అతిసార సోకినట్లు అయితే తల్లి పాలు ఇవ్వటం మానకూడదు తగినంత పోషక, అనుబంధ ఆహారం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాలలో ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు తీసుకొనవచ్చును ఆ మిశ్రమాన్ని ఒక లీటర్ త్రాగు నీటిలో కలిపి అతిసార అయినా ప్రతిసారి ఈ ద్రావణమును త్రాగిస్తూ ఉండవలెను ఈ ద్రావణమును కలిపిన 24 గంటల లోపల ఉపయోగించవలెను. ఎవరికీ అయినను అతిసార ప్రమాద సంకేతములు ఉన్నచో పలుమార్లు నీళ్ల విరోచనాలు, వాంతులు కావటం, తల్లిపాలు త్రాగలేక పోవటం బాగా నీరసంగా మగతగా ఉండటం కొన్ని సందర్భములలో జ్వరం రావటం, చర్మం ముడతలుగా ఏర్పడడం మొదలగు లక్షణాలు కనిపించిన వెంటనే సమీపములో ప్రాథమిక ఆరోగ్య కేంద్రములలో కానీ సామజిక ఆరోగ్య కేంద్రములోకాని ఆషా లేక ఎ.యన్.యమ్. ద్వారా చేరవలెనన్నారు. అతిసార వ్యాధి నివారణ, సహాయం కొరకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో అత్యవసర విభాగమును ఏర్పాటు చేశారన్నారు. ఈ విభాగము 24 గంటలు పనిచేయుచుండును ఈ విభాగము నెంబర్ 9515324799 ప్రజలు అందరు వినియోగించుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి తెలియచేశారు. గిద్దలూరు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పర్యటించిన జిల్లా వైద్య, ఆరోగ్యశాఖఅధికారి డా. సురేష్ కుమార్, అర్బన్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షరీఫ్, డాక్టర్ భార్గవ్ రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్లు సుధారాణి, రాజేశ్వరికి పలు సూచనలు జారీ చేశారు.

# ఘనంగా విజయోత్సవ ర్యాలీ



పొదిలి మేజర్ న్యూస్ : శ్రీ వీరిశెట్టి జూనియర్ కాలేజ్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు వీరిశెట్టి కాలేజీ లో బెటర్మెంట్ ప్రథమ సంవత్సరం పరీక్షల్లో ఎంపీసీ విజయ కేతనం 470 మార్కులకు 464 మార్కులు సాధించిన మొదటి సంవత్సరం ఎంపీసీ గుంటూరు రమ్యకృష్ణ రాష్ట్రస్థాయిలోనే ర్యాంకు విద్యార్థులు కాలేజీ యాజమాన్యం అభినందనలు తెలియజేశారు సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి పెద్ద బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించిన విద్యార్థులు పొదిలి పట్టణంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచిన శ్రీవిరిశెట్టి విద్యాసంస్థలని పలువురు తెలిపారు. రాష్ట్రస్థాయి మార్కులు వచ్చినందుకు అభినందనలు వ్యక్తం చేస్తున్న పొదిలి పట్టణ ప్రజలు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎం శ్రీనివాసులు, డైరెక్టర్ కృష్ణంరాజు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ నరసింహారావు తదితరులు విద్యార్థులు కాలేజీ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# గునుపూడిని సన్మానించిన పలువురు టిడిపి నాయకులు



పొదిలి, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించటంతో పాటు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఘన విజయానికి. ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డి విజయానికి వారి బాధ్యతగా విశేష కృషి చేసిన టిడిపి సీనియర్ నాయకులు. రాష్ట్ర టిడిపి కార్యదర్శి. మాజీ జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు గునుపూడి భాస్కర్.ను దానికి ఆయన నివాసంలో పలువురు టిడిపి నాయకులు కలిసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.. పార్టీ అభ్యర్థుల విజయానికి ఎంతో కృషి చేశారని మీ సేవలు మరువలేనివని వారు గునుపూడి భాస్కర్ ను కొనియాడారు.ఈ సందర్భంగా భాస్కర్ ను దుశ్యాలవాలతో సత్కరించారు.గునుపూడి భాస్కర్ ను అభినందించిన వారిలో మార్కాపురం మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు మద్దిరాల నర్సారెడ్డి. ఏటి కొండలు. ఎన్ ఎం . ఏడు కొండలు. బి.నరసింహం తదితరులు పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



వలేటివారిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని సింగమనేనిపల్లి గ్రామంలో అభయాంజనేయ స్వామి ఆలయ మొదటి వార్షికోత్సవం సందర్భంగా బుధవారం రాత్రి తిరునాళ్ల నిర్వహించారు. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కార్యక్రమాల్లో పాల్గొని ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విద్యుత్ ప్రభ పై, నాగేశ్వరరావును గ్రామస్తులు సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అత్తోట అంజమ్మ, గ్రామ పార్టీ అధ్యక్షుడు విజయసారథి, పార్టీ నాయకులు అత్తోట వెంకటేశ్వర్లు, కొత్త మాధవరావు, లక్ష్మీనరసింహం మరియు తెలుగుయువత పాల్గొన్నారు.

# ఘనంగా సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకలు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మీర్జాపేట పంచాయతీలో ఉన్న గంగుపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీపట్టాభి సీతారామ స్వాముల వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం ఆలయ కార్యనిర్వాహక బృందం, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడంజరిగింది. గురువారం ఉదయం 8 గంటలకు శాస్త్ర యుక్తంగా వేద పండి తుల తోపంచా మృతాభిషేకం, అర్చన, అష్టోత్తరం, శతనామావళి తదితర పూజా కార్యక్రమాలు, 9.45 నిమిషాలకు శాంతి కళ్యాణము, సాయంత్రం 6 గంటలకు అశ్వ వాహనంపై గ్రామోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు చుట్టు ప్రక్క గ్రామాల్లోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారి, వారిభక్తిని చాటుకుని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహక బృందం, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలలో కాశీనాథ్, రామిరెడ్డి



మార్కాపురం రూరల్, మేజర్ న్యూస్: మండలంలోని బొడిచెర్ల గ్రామం నందు దూదేకుల ఖాసీం సాహెబ్ మేనకోడలు వివాహ మహోత్సవానికి జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్, టీడీపీ మార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి ,పరమేశ్వరరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, జనసేన నాయకులు పిన్నెబోయిన శ్రీనివాసులు, దుగ్గి రామిరెడ్డి, ఫణి, శివకృష్ణ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# పేషెంట్ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న గునుపూడి



పొదిలి మేజర్ న్యూస్ : సంఘం డైరీ పార్లర్ మనోహర్ సోదరుడు మనోజ్ కు కొన్ని రోజుల క్రితం యాక్సిడెంట్ అయింది. సమాచారం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గునుపూడి భాస్కర్ గురువారం స్థానిక పొదిలి ఉడుముల హాస్పిటల్లో చికిత్స పొందుతున్న మనోజ్ ను సందర్శించి పరామర్శించారు.. వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.. మనోజ్ త్వరగా కోలుకోని ఇంటికి రావాలని గునుపూడి భాస్కర్ ఆకాంక్షించారు.గునుపూడి భాస్కర్ వెంట పొదిలి మాజీ ఉప సర్పంచ్ షేక్ జిలాని తదితరులు పాల్గొన్నారు

## చికిత్స పొందుతూ లైన్ మెన్ మృతి

అద్దంకి, మేజర్ న్యూస్ : విద్యుదాఘాతానికి గురైన లైన్మెన్ నాగేశ్వరరావు చెన్నై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం కన్నుమూశాడు. పోలీసులు అందించిన సమాచారం మేరకు అద్దంకి పట్టణంలో విద్యుత్ లైన్మెన్ గా పని చేస్తున్న ఎన్.నాగేశ్వరరావు ఈనెల 21వ తేదీ సాయంత్రం బ్రహ్మానందం కాలనీ దారిలో తీగల మరమ్మతులు జరిపిస్తున్నాడు. ఆ సమయంలో 11కేవీ విద్యుత్తు తీగలు ఆయన్ను తాకడంతో పైనుంచి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. హుటాహుటిన ఒంగోలు వైద్యశాలకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం చెన్నై తరలించారు. రవి గ్లోబల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన గురువారం మృతిచెందినట్లు పోలీస్టేషన్ కు మృతుని బంధువులు సమాచారం ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు నాగేశ్వరరావు కు భార్య అరుణ, ఇద్దరు సంతానం ఉన్నారు.

## సచివాలాయ ఉద్యోగుల నిర్లక్ష్యం

### -ఆకస్మిక తనిఖీ చేసిన తెలుగు దేశం నాయకులు



పొదిలి మేజర్ న్యూస్: నగర పంచాయతీ లోని సచివాలయాలలో అర్జీదారులు, సామాన్య ప్రజల ఫిర్యాదు మెరుకు, సచివాలయ సిబ్బంది తమ విధులకు సరిగా హాజరు కావటం లేదని, గురువారం ఎన్ని సార్లు వెళ్లిన సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండటం లేదన ఫిర్యాదుతో దేశం మండల అధ్యక్షులు మీగడ ఓబుల్ రెడ్డి మరియు పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దుస్ ఆధ్వర్యంలో దేశం నాయకులు పొదిలి 5 వ సచివాలయం ఆకస్మికంగా తనిఖీ చేసి, సిబ్బంది లేని ఖాళీ కుర్చీలు, పొంతన లేని సమాధానాలు విని అసహనం వ్యక్తం చేసారు. సమంధిత అధికారులు విధులలో నిర్లక్ష్యం వహించి ప్రజలను ఇబ్బంది గురి చేస్తే సహించేది లేదని తెలియజేసారు.ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఎంతో నమ్మకం తో తమకు అధికారం ఇచ్చారాని, అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహించిన, ప్రజలకు ఇబ్బంది గురిచేసిన తాము ఊరుకునేది లేదని వారు తెలియజేశారు.తాము రోజు అన్ని ప్రభుత్వ కార్యాలయలో తనిఖీ చేస్తామని ఎటువంటి పొరబాటులు వున్న సంబంధిత పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో 12 వ వార్డు కన్వీనర్ మౌలాలి, 9 వ వార్డు కన్వీనర్ వీరిశెట్టి సురేష్, 13 వ వార్డు కన్వీనర్ బొడ్డు సుబ్బయ్య, యువ నాయకులు గిద్దలూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## కొంగలవీడు గ్రామంలో 16 గేదెలు అపహరణ

గిద్దలూరు, మేజర్న్యూస్: మండలంలోని కొంగలవీడు గ్రామానికి చెందిన ఎనిమిది మంది బీసీ కాలనీకి చెందిన బీద రైతుల 16 (గేదెలు) మూగ జీవులను ఎండల కాలము అయినందున బీడు భూములకు మేయడానికి పోయిన సాయంత్రానికి వచ్చేవి కానీ ఈ గేదెలు బక్రీద్ పండగ రోజు సాయంత్రం వ్యవధి నుంచి తిరిగి రాకపోయేసరికి కొంగలవీడు గ్రామంలోని బీసీ కాలనీ రైతులు భయబ్రాంతులకు గురవుతున్నారు. రైతుల పేర్లు పందన బోయిన ఆవులమ్మ, పందన బోయిన బాలరాజు, పందనయిన రాజభూపాలు, సుబ్బలక్ష్మమ్మ, బోనబోయిన రమాదేవి, కొత్తకోట రాజకృష్ణ, పందన బోయిన పెద్దయ్య, గొల్ల వీరనారాయణ.

## రైతుల సమస్యలపై తాసిల్దార్‌కు వినతి



మార్కాపురం, మేజర్న్యూస్: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌కు ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సమస్యలపై వినతి పత్రం అందజేస్తున్న రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పి.వి.కొండయ్య, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అందె నాసరయ్య, ఖాసీం నాయకులు సిఎహ్ వీరయ్య, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెంచాలి

### - ఎంఇఓ కొండారెడ్డి

సి.ఎస్.పురం, మేజర్న్యూస్: విద్యాప్రవేశం కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెంచడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషిచేయాలని ఎంఇఓ ఆర్.కొండారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వెంకటాయచెరువు, పిల్లిపల్లి, బోయమడుగుల, బాలుపల్లి, బొడావులదిన్నె పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అర్హత కలిగిన ప్రతివిద్యార్థి నూరుశాతం పాఠశాలలో నమోదుచేసి ఉండాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు తల్లిదండ్రులపై ఉన్నట్లు బాలుపల్లి గ్రామంలో ఎక్కువమంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు వెళ్తున్నట్లు ప్రభుత్వ పాఠశాలలో ఉండేవిధంగా తల్లిదండ్రులు ఉపాద్యాయులు చూడాలని అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం విద్యాశాఖ ప్రకటించిన విద్యాప్రవేశం కార్యక్రమాన్ని ఈనెల 24వ తేది నుండి



జులై25వతేది వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టి గ్రామాల్లో ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి చేస్తున్న ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలని విద్యార్థుల ప్రవేశానికి ప్రత్యేకచర్యలు తీసుకోవాలని విద్యా కిట్లు పంపిణీ త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాద్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్వీకేపీ కళాశాలలో ఇంటర్,డిగ్రీ అడ్మిషన్లు నిర్వహించాలి




మార్కాపురం, మేజర్న్యూస్: వెనుకబడ్డ పశ్చిమ ప్రకాశంలోగల మార్కాపురంలోని ఎస్వికేపి ప్రభుత్వ ఎయిడెడ్ కళాశాలలో ఇంటర్మీడియట్, డిగ్రీ అడ్మిషన్లను చేర్చు కోవాలని స్థానిక సబ్ కలెక్టర్ ఆఫీస్ నందు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి.విజయ్ మాట్లాడుతూ 1964 నుంచి ఎయిడెడ్ కళాశాలగా కొనసాగుతున్నదన్నారు. అప్పటినుంచి ప్రస్తుతం వరకు యుజిసి, ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులతో ఈ కళాశాలలోని మౌలిక సౌకర్యాలను బోధన, బోధనేతర సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కళాశాలలో నేటికీ పనిచేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి ప్రభుత్వమే జీతాలు చెల్లిస్తున్నదన్నారు. మార్కాపురం ప్రాంతంలోని దాదాపు 5 మండలాల నుంచి పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఈ కళాశాలలోని ఇంటర్మీడియట్, డిగ్రీ కోర్సులలో చేరి ప్రభుత్వం నిర్ణయించిన అతి తక్కువ ఫీజులతో చదువుకునే వారన్నారు. ఈ కళాశాలలోని ఎయిడెడ్ కోర్సులలో 2019-20 విద్యా సంవత్సరం వరకు మాత్రమే అడ్మిషన్లను చేర్చుకోవడం జరిగిందన్నారు. లేదంటే ఈ విద్యా సంవత్సరం నుంచే నూతనంగా ప్రభుత్వ ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలలను ప్రారంభించి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు అడ్మిషన్లు చేరేలా చర్యలు చేపట్టాలన్నారు.

## క్వారీలో పేలుడు ప్రమాదాలు.. కానరాని భద్రతా చర్యలు



చీమకుర్తి, మేజర్న్యూస్ః గ్రానైట్ క్వారీలల్లో ముడిరాళ్లు పగల కొట్టడానికి జరిపే ప్రేలుడులు క్వారీలు దాటి ప్రక్క క్వారీల కార్మికుల ప్రాణాలకు ఎసరుపెడుతున్నాయి. సహజంగా సాయంత్రం వేళ్లలల్లో క్వారీలలో ముడిరాయిని పగల కొట్టటానికి ప్రేళ్లులు జరుపుతారు. ఇందుకు అధిక మొత్తంలో పేలుడు ప్రదార్థములు ఉపయెగించటం వల్ల పగిలిన రాళ్లు ప్రక్క క్వారీలల్లో పడుతున్నాయి. ఇటీవల గ్రానైట్ క్వారీలల్లో భద్రతా వారోత్సవాలు జరిగాయి. అందులో వారం రోజుల పాటు క్వారీలల్లో భద్రతకు తీసుకోవాల్సిన చర్యల గురించి గునుల భద్రతా అదికారులు క్వారీ కార్మికులకు వివరిస్తారు.



అయినా ఈ వారోత్సవాలు నామ మాత్రంగానే జరుగుతున్నాయేకాని, వాటి వల్ల క్వారీలల్లో కార్మికుల భద్రతకు గ్యారంటీ లేకుండా పోతుంది. క్వారీల యజమాన్యాల మధ్య అవగాహన లోపం వల్ల పేలుడులు జరిపేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోక పోవటం వల్లే బుధవారం నాడు జరిగిన సంఘటన రామతీర్థం సమీపంలో ఉన్న జయ మినరల్స్ గ్రానైట్ క్వారీలో పనిచేస్తున్న మైన్స్ మేట్ అనందబాబుకు ప్రక్క క్వారీలో నుంచి బ్లాస్టింగ్ రాయి వచ్చి పడి కుడి చేతికి తీవ్రగాయం కావటంతో, ఒంగోలులోని ఒక ప్రయివేట్ హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. అయితే మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించారు. అక్కడ మైన్స్ మేట్ ఆనంద్ బాబుకు కుడిచేయి తొలగించాల్సిన పరిస్థితి ఏర్పండింది. అయితే బుదవారం జయ మినరల్స్ గ్రానైట్ క్వారీలో బ్లాస్టింగ్ జరగలేదని క్వారీ ప్రతినిధి ప్రసాదు తెలుపుతున్నారు.

**– సంఘటనా స్థలాన్ని పరిశీలించిన డి.డి.ఎం.యస్......**

రామతీర్థం ప్రాంతంలోని జయ మినరల్స్ గ్రానైట్ క్వారీలో ప్రక్క క్వారీ నుంచి వచ్చిన బ్లాస్లింగ్ రాయిపడి మైన్సమేట్ ఆనంద్‌బాబు కుడిచేయి తీయాల్సిన పరిస్థితి రావటంతో గురువారం డి.డి.యం.యస్.జ్ఞానేశ్వర్ జయ మినరల్ గ్రానైట్ క్వారీని పరిశీలించారు. ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. బ్లాసింగ్ రాయి ఏ క్వారీ నుంచి వచ్చింది అనేదానిపై ప్రక్కనున్న క్వారీలను పరిశీలించారు. ఆర్.ఆర్.గ్రానైట్స్, హంసా గ్రానైట్స్, నాసా గ్రానైట్స్‌లోని బ్లాసింగ్ జరిపిన ప్రాంతాలను పరిశీలించారు. హంసా గ్రానైట్ క్వారీలోని సి.సి.పుటేజ్‌లను డిడియంయస్ జ్ఞానేశ్వర్ పరిశీలిస్తున్నట్లు సమాచారం........ ఏ క్వారీలల్లో ప్రేలుడు రాళ్ల వల్ల ప్రమాదం జరిగిందో డిడియంయస్ జ్ఞానేశ్వర్ తేల్చవలసి ఉంది. ప్రమాదం జరిగిన క్వారీలల్లో భద్రతా చర్యలను సక్రమంగా జరిపేటట్లు అదికారులు తగు చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా క్వారీల యజమాన్యాలు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## ఇంటర్, డిగ్రీ కళాశాలలో కాంట్రాక్ట్ లెక్చరర్స్‌కు రెన్యువల్ ఉత్తర్వులు ఇవ్వాలి

ఒంగోలు, మేజర్న్యూస్: ఇంటర్, డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్స్‌కు 2024-25 విద్యా సంవత్సరానికి రెన్యువల్ ఉత్తర్వులను వెంటనే జారీ చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఆర్ మోహన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కామ్రేడ్ ఆర్.మోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో 700 ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలు ఉన్నాయి. ఈ కళాశాలలో 3,629 మంది కాంట్రాక్ట్ లెక్చరర్స్ పనిచేస్తున్నారు. రెగ్యులర్ లెక్చరర్స్ కేవలం 1200 మంది మాత్రమే, అంటే 67 శాతం మంది కాంట్రాక్టు లెక్చరర్‌తో కళాశాలలో విద్యా బోధన చేయిస్తున్నారు. అలాగే రాష్ట్రంలో 173 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 630 మంది కాంట్రాక్టు అధ్యాపకులు, విద్యాబోధన చేస్తున్నారు. వీరందరికీ గత రెండు నెలలుగా జీతాలు లేవు, కానీ కళాశాల ప్రారంభమై వారం రోజులు గడుస్తున్నా ఇంతవరకు రెన్యువల్ ఉత్తర్వులు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయలేదు. అయితే 2019లో ఎన్నికలు సమీపిస్తున్న కాలంలో టిడిపి ప్రభుత్వం కాంట్రాక్టు లెక్చరర్స్‌కు మినిమం టైం స్కేల్ అమలు చేస్తూ ప్రతి ఏటా పది రోజులు విరామంతో 12 నెలలు జీతాలు ఇచ్చేలా జీవో జారీ చేసింది. గజిట్ నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది. ఆ తర్వాత జీవో నెంబర్ 114 విడుదల చేసింది. జీవో నెంబరు 114 ప్రకారం వారిని రెగ్యులర్ చేయకుండానే వైసీపీ ప్రభుత్వం దిగిపోయింది. అందువలన ప్రస్తుత చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఇంటర్, డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న 4,369 మంది కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ను పర్మినెంట్ చేయాలని కామ్రేడ్ ఆర్.మోహన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రేపు చీమకుర్తి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

చీమకుర్తి, మేజర్న్యూస్ః ఈ నెల 29వ తేది శనివారం చీమకుర్తి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఉదయం 11 గంటలకు మున్సిపల్ చైర్ పర్సన్ జి.రాజ్యలక్ష్మి అధ్యక్షతన జరుగుతుందని, కావున వైస్ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షను సభ్యులు తప్పని సరిగా హాజరుకావాలని మున్సిపల్ కమిషనర్ ఈశ్వరరాజు ఒక ప్రకటనలో తెలిపారు.

## చీమకుర్తి యం.యస్.ఆర్.విద్యార్థుల విజయభేరి



చీమకుర్తి, మేజర్న్యూస్ః మే నెల 2024లో నిర్వహించిన ఇంటర్‌మీడియట్ సప్లమెంటరీ పరీక్ష ఫలితాలల్లో చీమకుర్తి యం.యస్.ఆర్.జూనియర్ కళాశాల విద్యార్థులు విజయభేరి.



– మొదటి సంవత్సరం ఎంపిసి (ఇంగ్లీషు) విభాగంలో పోకల జయవర్షిణి... 462/470 మార్కులు సాధించి టౌన్ ఫస్టు , బల్లిపల్లి శివాణి ... 461/470 మార్కులు సాధించి టౌన్ సెకండ్, శాంబెల్ కిషన్... 460/470 మార్కులు సాధించి టౌన్ థర్డ్ , – మొదటి సంవత్సరం (బైపిసి) ఇంగ్లీషు విభాగంలో ముక్తవరపు శ్రీవాణి... 428/440 మార్కులు సాధించి టౌన్ ఫస్టు.



– మొదటి సంవత్సరం (సిఇసి) ఇంగ్లీషు విభాగంలో గుంజి రిబ్బ ... 458/500 మార్కులు సాధించి టౌన్ ఫస్టు సాదించారు.

అత్యధిక మార్కులు సాదించిన విద్యార్థులను యంయస్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.వి.శివారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు యం.నాగార్జున రెడ్డి, యం.గోపికృష్ణారెడ్డి, వి.వెంకారెడ్డి మరియు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# హంగులు ఆర్భాటాలు వద్దు..వృద్ధులకు పెన్షన్ పంపిణీ ముద్దు

## వీక్షణ సమావేశంలో మంత్రులు గొట్టిపాటి, అనగాని



బాపట్ల మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం నగదును ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పంపిణీ చేయాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం అమలు తీరుపై జిల్లా, మండల స్థాయి అధికారులతో జిల్లా ఇంఛార్జి కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ గురువారం వీక్షణ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర సచివాలయం నుంచి మంత్రులు, జిల్లాలోని శాసనసభ్యులు పాల్గొని మాట్లాడారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ పథకాన్ని పెంచి ప్రజలకు ఇస్తుందని మంత్రి రవికుమార్, సత్యప్రసాద్ చెప్పారు. జూలై ఒకటో తేదీన సచివాలయాల సిబ్బంది లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ నగదు పంపిణీ చేయాలని ఆదేశించారు. ఏప్రిల్ నుంచి పెరిగిన పింఛన్ సొమ్ము, జూలై పెన్షన్ కలిపి రూ.7000లు లబ్ధిదారులకు ఇవ్వాలన్నారు. అలాగే 11 రకాల కేటగిరీలలోని లబ్ధిదారులకు పింఛన్ రెండింతలు అయిందన్నారు. ఈవిషయాన్ని లబ్ధిదారులకు వివరించాలన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. పండుగ వాతావరణంలో పింఛన్ నగదు పంపిణీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఉద్యోగులంతా కలిసి పని చేయాలని సూచించారు. తప్పులు జరగకుండా, పింఛన్ సొమ్ము పక్కదారి పట్టకుండా పర్యవేక్షించాలన్నారు. పింఛన్ పంపిణీ కార్యక్రమంలో వాలంటీర్లను దగ్గరకు రానివ్వరాదన్నారు. షామ్యానాలు వేయడం, లబ్ధిదారులందరిని ఒకే చోటకు తెచ్చి సభలు నిర్వహించడం వంటివి చేయరాదన్నారు. ఇంటింటికి వెళ్లి పింఛన్ ఇవ్వాలన్నారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం లబ్ధిదారులకు సక్రమంగా నగదు పంపిణీ చేయాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ ఆదేశించారు. నూరుశాతం తొలి రోజే నగదు పంపిణీ చేయాలని, సాంకేతిక కారణాలు ఎదురైతే మిగిలినవన్నీ రెండో తేదీన పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే పింఛన్ పంపిణీలో విధులు నిర్వర్తించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఉద్యోగి 50 మంది లబ్ధిదారులకు పింఛన్ నగదు ఇచ్చేలా మ్యాపింగ్ చేయాలన్నారు. ఒకటో తేదీ సోమవారం ఉదయం 6 గంటలకు పింఛన్ నగదు పంపిణీ ప్రారంభించేలా అధికారులు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఇందుకోసం 29వ తేదీన అన్ని ప్రాంతాలలో బ్యాంకుల నుంచి నగదు డ్రా చేసుకోవాలన్నారు. జిల్లాలో 2,33,599 మంది లబ్ధిదారులుండగా 2,33,100 మంది ఇళ్లకు వెళ్లి నగదు అందజేస్తామని, మిగిలిన వారికి నేరుగా పంపిణీ చేయాలన్నారు. ఇందుకోసం జిల్లాకు రూ.157కోట్ల నగదు విడుదలైందన్నారు. ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారుల బయోమెట్రిక్, ఐరిష్, ఉద్యోగుల ధ్రువీకరణతోనే నగదు అందజేయాలన్నారు. పింఛన్ పంపిణీలో వాలంటీర్ల జోక్యం ఉండరాదని, నిబంధనలు ఉల్లంగిస్తే సదరు ఉద్యోగులపై క్రమ శిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లబ్ధిదారులకు మేలు జరిగే లక్ష్యంతోనే పని చేయాలన్నారు. 477 సచివాలయాలు జిల్లాలో ఉన్నాయని, అందులో 4,307 మంది ఉద్యోగులు పని చేస్తున్నారని తెలిపారు. నగదు పంపిణీకి ఉద్యోగుల కొరత ఏర్పడితే ఏ శాఖ ఉద్యోగులనైనా విధుల్లోకి తీసుకోవచ్చన్నారు.

ఈ సమావేశంలో బాపట్ల, వేమూరు, పర్చూరు, చీరాల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, నక్కా ఆనందబాబు, ఏలూరి సాంబశివరావు, ఎం.మాల కొండయ్య, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, డి ఆర్ డి ఎ పి డి వై.పిచ్చిరెడ్డి, ఎల్ డి ఎం శివకృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీకి ఏర్పాట్లు చేయాలి

## - ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా జులై ఒకటో తేదీ నుండి పెన్షన్ల పంపిణీకి తగిన ఏర్పాట్లు జరుగుతున్న నేపథ్యంలో, నియోజకవర్గ పరిధిలో పెన్షన్లు పంపిణీ జరగాలని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు సూచించారు. బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఐదు మండలాల ఎంపీడీవోలతో పెన్షన్లకు పంపిణీకి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన విధంగా ఏప్రిల్ మే జూన్ నెలకి పెంచిన వెయ్యి రూపాయల నగదు ప్రతినెలా అందించే రూ4 వేల తో కలిపి లబ్ధిదారులకు రూ 7వేలు అందజేయాలన్నారు.ఒకటవ తేదీన సచివాలయ సిబ్బంది,ఇంటి వద్దనే పెన్షన్లు అందించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంపీడీవోలు బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.

# ఎమ్మెల్యేని సన్మానించిన ఆర్మీ విజయ్

బాపట్ల, మేజర్‌న్యూస్: జాతి భవిత యువత చేతిలోనే ఉంది దానికోసం వారు ఎన్ని ఎదురు దెబ్బలు తినడానికైనా సిద్ధపడతారు వీరిలో చాలామంది తమ కుటుంబాల వారసత్వాన్ని కొనసాగిస్తున్నప్పటికీ చాలామంది యువ నాయకులు తమ సొంతగా ఎదగాలని కోరుకుంటూరు మార్పు కోసం యంగ్ లీడర్స్ అంటే స్థానిక అవసరాలను వెలికి తీసి మార్పుకు దారి తీసే పరిష్కారాలను అన్వేషించడం ద్వారా వారికి సమాజంపై సానుకూల ప్రభావం చూపే సాధనాలను ప్రజలకు అందుబాటులోకి తేవటం నాయకుల లక్ష్యం ఆ సామాజిక స్పృహ తోనే ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సేవ చేస్తూ ప్రజలకు అత్యవసరమైన విషయాలలో సహాయం చేస్తూ కొంతమంది యువ నాయకులు ముందుకు రావడం జరుగుతుంది. అలా వచ్చిన వారిలో కష్టాలలో నుండి చిన్న చిన్న వ్యాపారలు చేసుకుంటూ కొన్ని వ్యాపార సంస్థలు స్థాపించి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తూ ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేనున్నాను అంటూ ఎంతో నిరాడంరా జీవితాన్ని గడుపుతున్న వ్యాపార దిగ్గజం ఆర్మీ విజయ్ బాపట్ల నియోజకవర్గంలో ఈ పేరు తెలియని వారు అంటూ ఎవరూ ఉండరు నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా విజయ్ వద్దకు వెళితే ఎంతో కొంత ఊరట కలుగుతుంది మనకి అని అతని తలుపు తట్టని వారంటూ ఎవరూ ఉండరు అని ప్రజలు అనుకుంటున్నారు అతని అభిమానులు మీరు కూడా ఏదో ఒక పార్టీలో నాయకుడిగా ఉంటే ఇంకా ప్రజలకి ఎంతో మేలు జరుగుతుంది మాకు అని అడిగిన అభిమానులకు ప్రజలకి అతను చెప్పిన సున్నితమైన జవాబు



మీ కష్టాలని తీర్చటంలో ఉన్న సంతృప్తి నాకు చాలా తృప్తినిస్తుంది ఇప్పటి వరకు నేను నాయకుడిని అవ్వాలని ఎప్పుడూ అనుకోలేదు అవకాశం వస్తే తప్పకుండా మీరు కోరిన కోరిక తీరుస్తానని అభిమానులతో ఆర్మీ విజయ్ తెలిపారు ఈ సందర్భంగా బుధవారం బాపట్ల వ్యవసాయ మార్కెట్ యార్డులో శాసనసభ్యులు నరేంద్రవర్మరాజు వ్యవసాయాధికారుల సమీక్ష సమావేశం నిర్వహించిన సందర్భంగా ఈ సమావేశానికి హాజరైన ఆర్మీ విజయ్ ఎమ్మెల్యేకి శాలువతో పుష్పగుచ్ఛంతో తన అభిమానం చాటుకున్నారు

# ఆదర్శ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా

## - ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి -



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఆదర్శ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. కనిగిరి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ వివి రమణయ్య, ఎస్ఎంసి చైర్మన్ గోపిశెట్టి బాల చెన్నారావు, అధ్యాపకులు గురువారం ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతుల లేని కారణంగా విద్యార్థినీ విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి వారు తీసుకెళ్లారు. రోడ్డు నిర్మాణం పూర్తి చేయడం జరుగుతుందని, మౌలిక వసతుల కల్పనకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. కాంట్రాక్ట్ అధ్యాపకుల రెన్యువల్ ప్రొసీడింగ్ ఇవ్వని కారణంగా వేతనాలు అందే పరిస్థితి లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే సంబంధిత శాఖ జెడి దృష్టికి ఎమ్మెల్యే తీసుకు వెళ్లడం జరిగింది. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి ఆదర్శ పాఠశాలల కాంట్రాక్టు అధ్యాపకుల రెన్యువల్ ప్రొసీడింగ్స్ ఇచ్చేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించేలా అధ్యాపకులు కృషి చేయాలని సూచించారు. ఎమ్మెల్యే అయిన వెంటనే పాఠశాలకు వెళ్లే రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకోవడం పట్ల ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ కిషోర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కారించాలి:ఎస్పీ





ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో నెలవారీ నేరసమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ఎస్పీ ప్రత్యేకించి గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, ఎన్‌డి పిఎస్ ఎలక్షన్ సంబంధిత కేసులు, లోక్‌అదాలత్, రౌడీ షీట్స్, ఎన్‌బిడబ్ల్యుఎస్ రోడ్డు ప్రమాదాలపై, డిపిఓలో వివిధ పెండింగ్ రిప్లయ్స్, ఇతర కేసులను సమీక్షిం చారు. జూన్ 29న జరిగే లోక్‌అదాలత్‌లో రాజీపడదగిన కేసులను లిస్ట్ అవుట్ చేసి, కేసులను పరిష్కరించేం దుకు కృషి చెయ్యాలన్నారు. ఎవరైనా దురదృష్టవశాత్తు హిట్ అండ్ రన్ మోటార్ యాక్సిడెంట్ కేసులో మరణించిన తీవ్ర గాయాలైన బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ఫిర్యాదులను తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటు లో ఉండాలని, విధుల్లో నిజాయితీగా, పారదర్శకంగా, జవాబుదారీగా పని చేస్తూ ఫిర్యాదుల పట్ల జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలన్నారు. పోలీస్ సిబ్బంది సంక్షేమం దృష్ట్యా వారి సమస్యలను తెలుసు కుని అధికారులు ఎప్పటికప్పుడు ప్రత్యేకచర్యలు చేపట్టాలని సూచించారు. సమిష్టి కృషితోనే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించగలిగామన్నారు. పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఎన్నికల విధులను సమర్ధవంతంగా నిర్వహించిన ఏఎస్పీ (క్రైమ్) యస్.వి శ్రీధర్‌రావు, ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, డిఎస్పీలు రామరాజు, అశోక్ వర్ధన్, బాల సుందరం, ఎఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్, పలువురు సిఐలను, ఆర్ఐలను, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, సిబ్బందిని జిల్లాఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసాపత్రాలను అందజేశారు. అనంతరం అర్ధవీడు పోలీస్ స్టేషన్ పరిధిలో హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు, జరిమానా శిక్ష పడటంలో కీలకంగా వ్యవహరించిన కంభం సిఐ రామ కోటయ్య, అర్ధవీడు ఎస్సై యం. అనిత, పొదిలి ఎస్సై కోటయ్య, అర్ధవీడు కానిస్టేబుల్ లక్ష్మినాయక్, అర్ధవీడు పియస్ హోమ్ గార్డు యం. నాగరాజులను జిల్లా ఎస్పీ అభినందించి, ప్రశంసా పత్రాలను అందచేశారు. ఈ నేర సమీక్ష సమావేశంలో ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఎస్పీ (క్రైమ్) యస్.వి. శ్రీధర్ రావు, డిఎస్పీలు, కిషోర్ బాబు, రామరాజు, అశోక్ వర్ధన్, బాల సుందరం, పోలీస్ లీగల్ అడ్వైసర్ వేణుగోపాల్, సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి డాక్టర్ చాపల వంశీకృష్ణ దంపతుల సేవలు అభినందనీయం






కొత్తపట్నం, ఒంగోలు, మేజర్‌న్యూస్: డాక్టర్ చాపల వంశీ కృష్ణ దంపతులు విద్యాభివృద్ధికి చేస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా ఉప విద్యాశాఖాధికారి అనిత రోజా రాణి కొనియా డారు. గురువారం మండలంలోని కె పల్లెపాలెం సౌత్ స్కూల్‌లో, నార్త్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ వైద్యశాల అధినేత డాక్టర్ చాపల వంశీకృష్ణ, ఆయన సతీమణి డాక్టర్ చాపల శాంత కుమారి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా ఉప విద్యాశాఖాధికారి రోజా రాణి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు నోట్ పుస్తకాలును పంపిణీ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ డాక్టర్ చాపల వంశీకృష్ణ దంపతుల చేస్తున్న సేవలను కొనియా డారు. గ్రామంలో అందరూ చదవాలి అందరూ ఎదగాలనే ఉద్దేశంతోనే విద్యార్థిని విద్యార్థులకు రాత పుస్తకాలు పంపిణీ చేయడం జరుగు తుందని శ్రీరాం సూపర్ స్పెషాలిటీ వైద్యులు వంశీకృష్ణ అన్నారు.

గ్రామంలో విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిలో భాగంగా 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి గ్రామంలో ఉన్న మూడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యా ర్థులందరికీ ఈ విద్యా సంవత్సరానికి సరిపడ అన్ని రకాల నోటు పుస్తకాలను అందించడం జరిగింది. విద్యార్థులను ప్రోత్సహించడం కోసం గత విద్యా సంవత్సరంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థుల ఫోటోలను ఈ నోటు పుస్తకాల కవర్ పేజీ మీద అందంగా ముద్రించి అందజేశారు.

ఈ కార్యక్రమంలో హైరిస్క్ ప్రెగ్నెన్సీ స్పెషలిస్ట్ డా. చాపల శాంత కుమారి, శ్రీరామ్ బాలసంస్కార కేంద్రాల కోఆర్డినేటర్ విను కొండయ్య, మండల విద్యాశాఖాధికారి పద్మావతి, హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఎం శ్రీదేవి, మూడు పాఠశాలల ప్రధానోపాధ్యా యులు మస్తాన్, కృష్ణ ప్రసాద్, తిరుమలాబి, ఉపాధ్యాయులు కొక్కిలిగడ్డ సుబ్బారావు, నాగేశ్వరరావు, విద్యార్థులు, గ్రామ కాపు పోతురాజు, ప్రజలు, హాస్పిటల్ సిబ్బంది నాగరాజు, శ్యామ్, చిరంజీవి పాల్గొన్నారు.

# కోదండ రామునికి మొక్కు తీర్చిన కొట్రా వారి వీధి నాయకులు



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పట్టణం 28వ వార్డు కొట్రా వారి బజార్ కోదండ రామాలయంలో తెలుగుదేశం, జనసేన కార్యకర్తలు,వార్డు ప్రజలు నరేంద్ర వర్మ మంచి మెజార్టీతో గెలవాలని కోరుకున్న సందర్భంగా గురువారం101 కొబ్బరి కాయలు కొట్టి, మహిళలు మంగళ హారతులతో శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కు స్వాగతం పలికారు.అనంతరం రామాలయంలో పూజలు నిర్వహించి నరేంద్ర వర్మను దృశ్యాలవాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు,గత ప్రభుత్వంలో పెన్షన్లు తీసేవేసిన వారందరికీ పెన్షన్లు అందిస్తామన్నారు. తాను వారం రోజుల్లో ఆరు రోజులు ప్రజల కోసం సేవ చేస్తానని అన్నారు. తనను గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేశారు. కార్యక్రమంలో తాడి సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీను, గుండ్రెడ్డి శివ, మాజీ మున్సిపల్ ఇంచార్జ్ చైర్ పర్సన్ నరాల శెట్టి ప్రకాష్ రావు, సబ్మినేని కిషోర్ చౌదరి, కొట్ర లక్ష్మీనారాయణ, కొట్ర మణికంత, మహేష్, తాడి వెంకటేశ్వరరావు, మాడ బుజ్జి బాబు,తాడి సామ్రాజ్యం, లక్ష్మీ శ్రీ, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# దళితుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు పెద్దపీట:ఖైతేపల్లి షాలెంరాజు



అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దళిత వర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని గ్రేస్ ఫౌండేషన్ అధినేత టిడిపి నాయకుడు ఖైతేపల్లి షాలెంరాజు పేర్కొన్నారు.గురువారం మండల కేంద్రమైన అమృతలూరు లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో దళితుల ఓట్లు కొల్లగొట్టుకున్న వైసీపీ ప్రభుత్వం వారిని ఓటు బ్యాంకు గానే ఉపయోగించుకున్నారు తప్ప దళిత వర్గాల సంక్షేమాన్ని గాలికి వదిలేసారన్నారు.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితులకు అందించే 24 రకాల సంక్షేమ పథకాలను వైసిపి ప్రభుత్వం నిలుపుదల చేసిందని గుర్తు చేశారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దళితులను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే ఉపయోగించుకుందని దళితుల సంక్షేమం కోసం ఎటువంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎస్సీ కార్పొరేషన్ సమీక్షించి వైసిపి ప్రభుత్వం చేసిన 24 సంక్షేమ పథకాలను తిరిగి పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నారు అన్నారు.జగన్‌రెడ్డి ప్రభుత్వం మూడు ముక్కలుగా చేసిన ఎస్సీ కార్పొరేషన్ ను తిరిగి ఏకధాటిపైకి తీసుకొచ్చేందుకు చంద్రబాబు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని షాలెంరాజు గుర్తు చేశారు. తెలుగుదేశం ప్రభుత్వంలో అన్ని వర్గాల కోసం న్యాయం అందిస్తూ ఆయా వర్గాల సంక్షేమానికి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పరంగా అందించే నామినేటెడ్ పదవుల్లో కూడా దళితులకు సముచిత ప్రాధాన్యం అందిస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని తెలియజేశారు.తెలుగుదేశం ప్రభుత్వంలో మాత్రమే దళిత వర్గాలకు న్యాయం జరుగుతుందని షాలెంరాజు తెలియజేశారు.

# చిన్న ముప్పలపాడులో విద్యార్థులకు కిట్లు పంపిణీ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిన్న ముప్పళ్ల పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేను బడికి పోతా అనే కార్యక్రమం లో భాగంగా విద్యార్థులకు బ్యాగ్‌లు, పుస్తకాలను పంపిణీ కార్యక్రమం విద్యా కమిటీ చైర్మన్ పగ్గాల రామయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ గ్రామ పార్టీ నాయకులు దర్శనం హనుమారెడ్డి కోటపాటి శేషయ్య మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం యుపి స్కూల్ నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పర్మిషన్ తెచ్చేందుకు గ్రామ ప్రజలు మరియు ఉపాధ్యాయులు సహకారంతో 45 రోజుల్లోనే హై స్కూల్‌గా ఆర్డర్స్ తీసుకురావటం జరిగిందని ప్రతి విద్యార్థి కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి మన ఊరికి మన పాఠశాలకి, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శ్రీనివాసులు, రిటైర్డ్ టీచర్ మూరక వెలుగొండ స్వామి, కోటపాటి శేషయ్య, మాజీ సర్పంచ్ గోరా వెంకట రంగయ్య దిరిశనం వెంకటేశ్వర రెడ్డి, కొటికల బాల బాదుర్ల, పెరుమాల బాలయ్య, బొప్పరాజు పరుశురాం, ఎం.వెంకటరమణారెడ్డి, కత్తి మార్కు, గురు స్వామి, పాఠశాల ఉపాధ్యాయులు కే.రామ్మోహన్రావు, పీవీ నారాయణ, పి.రమేష్, జి.శ్రీకాంత్, ఎం.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణాలకు భూ సేకరణ త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ రెవెన్యూ అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో వివిధ జాతీయ రహదారుల నిర్మాణాలకు నిర్దేశించిన భూ సేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో జాయింట్ కలెక్టర్ గోపాల క్రిష్ణ, రెవెన్యూ అధికారులతో సమావేశమై జిల్లాలో ఎన్ హెచ్-565, ఎన్ హెచ్ -216, ఎన్ హెచ్ -544డి, ఎన్. హెచ్ -167బి, ఎన్ హెచ్ -765, ఎన్ హెచ్ -544జి తదితర జాతీయ రహదారుల నిర్మాణాలకు నిర్దేశించిన భూ సేకరణ ప్రక్రియ పురోగతిపై సమీక్షించి, పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత రెవెన్యూ అధికారులు, రోజు వారీ లక్ష్యాలను నిర్దేశించుకొని త్వరగా భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ క్లెయిమ్స్ పై ప్రత్యేక దృష్టి సారించి రోడ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీన కనిగిరి ఆర్.డి.ఓ జాన్ ఎర్విన్, సంబంధిత మండల తహసీల్దార్లు, ఎన్.హెచ్.ఏ.ఐ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సూక్ష్మ చిన్న, మధ్య తరహా పరిశ్రమల వేడుక




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా పరిశ్రమల అధికారి, క్రిస్టల్ సీఫుడ్స్ వారు సంయుక్తంగా అంతర్జాతీయ సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల వేడుక ను ది. 27-06-2024న ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిశ్రమల అధికారి వై. రామకృష్ణ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో ఎంఎస్ఎంఈ ల పాత్ర ఉందని మరియు ఆర్థిక పరంగా ఆయా యూనిట్ల టాక్స్ చెల్లించడంలో ముందుంటాయని తెలిపారు. అంతేకాక ఎంఎస్ఎం ఈల ద్వారా ఉపాధి కల్పన మెండుగా ఉంటాయని తెలిపారు. అదేవిధంగా క్రిస్టల్ సీఫుడ్స్ డైరెక్టర్ సయ్యద్ వసీం మాట్లాడుతూ మినిస్ట్రీ ఆఫ్ ఎం ఎస్ ఎం ఈ వారి ప్రోత్సహకాలు ద్వారా అదే విధముగా బ్యాంకు వారి సహకారంతో అనేక మందికి ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు. శ్రిమ్ప్ ప్రాసెసింగ్‌లో అధునాతనమైన టెక్నాలజీ వచ్చిందని అందుకు బ్యాంకు వారు సహకరిస్తే ఇంకా కొంత మందికి మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి వీలుంటుందని తెలిపారు. కార్యక్ర మంలో పరిశ్రమల ప్రోత్సహక అధికారి టి.ఉమాశంకర్ మాట్లాడుతూ పాల్గొన్న వ్యక్తులకు ఎంఎస్ఎంఈ స్టార్టప్‌లుగా ఎదగాలని,ప్రాజెక్ట్ వివరాలు, నైపుణ్యాభివృధి మరియు ఆర్థిక పరమైన అంశాల వివరాలు అందిపుచ్చుకోవాలని, తదితర వివరాల కొరకు జిల్లా పరిశ్రమల అధికారి, జిల్లా పరిశ్రమల కేంద్రము, బాపట్ల వారిని సంప్రదించ వచ్చని అన్నారు.

# ఇంటర్ బెటర్మెంట్ ఫలితాల్లో ఎన్ఆర్ఐ విద్యార్థులు విజయదుంధిబి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఇంటర్మీడియట్ బెటర్మెంట్ ఫలితాల్లో ఎన్ఆర్ఐ కళాశాల విద్యార్థులు విజయ దుంధిబి మ్రోగించారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి, బైపీసీ విభాగాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించింది. జూనియర్ ఎంపిసీ విభాగంలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులు రాయవరపు వెంకట నాగ గోధా లక్ష్మీ దేవి 465/470, సన్నెబోయిన హేమలత 465/470, పావులలూరి మంజు అజితశ్రీ 465/470, మీసాల నాగ సాయి 463/470, కనుమూరి ప్రవల్లిక 463/470, మద్దిపాటి మేఘన 463/470, కుంచాల భాను శంకర్‌రెడ్డి 463/470, తిరగాబత్తిన స్వామి 462/470, మన్నెం లిఖిత్ 461/470, ఖాజా నిఖిత చంద్రకళ 460/470లు సాధించారు. బైపీసీ విభాగంలో రాష్ట్ర స్థాయి విద్యార్థులు పర్రే సుస్మిత రాణి 432/440, శంకరమంచి నాగ వైష్ణవి 431/440, వల్లూరి భవ్య శ్రీ 427/440, జూనియర్ ఇంటజ్ ఎంపిసీ విభాగంలో 450కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 60 మంది ఉన్నట్లు తెలియజేశారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యా సంస్థల డీన్ పి. సురేష్, ప్రిన్సిపల్ టి. మురళీ కృష్ణ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.



## యంయస్‌యంఇ అవగాహన సదస్సు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రపంచ యంయస్‌యంఇ దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని లాయర్ పేటలోని ఐసిఎఐ భవన్‌లో సభ గురువారం జరిగింది. ముఖ్య అతిథులుగా కెనరా బ్యాంక్ ఎజియం బిఎన్ మారుతి శశిధర్, కెనరా బ్యాంక్ జియం మనోజ్ విచ్చేసి యంయస్‌యంఇ అవగాహన సదస్సులో పాల్గొని ప్రసంగించారు. ఈ సభకు బైపాని జగన్మోహన్ రావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన మార్పులను, సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఎ బ్రాంచ్ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, సెక్రటరీ సిఎ సౌజన్య, ట్రెజరర్ సిఎ కిషోర్, చార్టెర్డ్ అకౌంటెంట్స్, సిఎలు కూరపాటి సుబ్బారావు, వెంకటేశ్వర్లు, మండల విజయకుమార్, రామ్‌ప్రసాద్ రంగనాయకులు, చైతన్యరెడ్డి, శంకర రావు, సత్యనారాయణ, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కలిసిన చల్లపల్లి చంద్రశేఖర్



మార్టూరు, మేజర్‌న్యూస్: మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో చల్లపల్లి చంద్రశేఖర్ గొల్లపాలెం ఢిల్లీలో ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.



## జీవో 117ను రద్దు చేయాలి

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: పేద విద్యార్థులను చదువుకు దూరం చేసే జీవో నంబరు 117ను రద్దు చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జేవీఆర్, బషీర్ ఉన్నీసా డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కనపర్తి జడ్పీ హైస్కూలో సభ్యత్వ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మెగా డీఎస్సీని ప్రకటించడం హర్షణీయమన్నారు. విద్యారంగ సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈశ్వరయ్య, మౌలాలి, జిల్లా ఉపాధ్యక్షురాలు కె.తిరుముల, వి.రామారావు, కట్టా వెంకటేశ్వర్లు, సంజీవకుమార్, ఐ.ప్రసాద్, ఐవీ.సుబ్బారావు, రమేష్, ఎన్.వీ.సుబ్బారావు, జే.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## తెగిపడిన విద్యుత్ తీగలతో 8 గేదెలు మృతి



కొనకనమిట్ల, మేజర్ న్యూస్ : మండలంలోని సిద్ధవరం పొలాల్లో మేతకు వెళ్లిన గేదలు తెగిపడిన విద్యుత్తు తీగలు తగిలి గురువారం ఎనిమిది గేదెలు మృత్యువాత పడ్డాయి. సుమారు వీటి విలువ విలువ రూ.7లక్షలు ఉంటాయాని బాధిత రైతులు తెలిపారు. సిద్ధవరం ఎస్సీ కాలనీకి చెందిన సిరుగూరి అచ్చమ్మ, చిరుగురి మార్కు లకు చెందిన రెండు గేదలు,మూగచింతలకు చెందిన బండారు శ్రీను, బండారు బుల్లయ్య, గుమ్మల ఆదయ్య లకు చెందిన మూడు గేదెలు, బండారి వెంకటేశ్వర్లుచెందిన రెండు గేదెలు , బండారు వెంకట రామయ్యలకు చెందిన ఒక గేదె చొప్పున మొత్తం 8గేదెలు విద్యుత్ షాక్ గురై మృతి చెందాయని గేదెల యజమానులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న విద్యుత్ ఏ ఈ రామకృష్ణ, సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను పరిశీలించారు.

# రైతుల సమస్యలు పరిష్కరించి, సాయం అందించాలి

కొనకనమిట్ల, మేజర్ న్యూస్ : రైతులు ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కరించి, ఆదుకోవాలని కోరుతూ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సీరియస్ సహాయకులు లక్ష్మీ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. రైతుకు సాగు సాయం క్రింద ప్రభుత్వం ప్రకటించిన రూ.20వేలు అందించాలని, వడ్డీ లేకుండా మూడు లక్షలు,5 లక్షల వరకు పావాల వడ్డీ కింద రుణాలు ఇవ్వాలని ఏపీ రైతు సంఘం మార్కాపురం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పీవీ కొండయ్య కోరారు. వ్యవసాయాంత్రికరణ క్రింద వ్యవసాయ పనిముట్లు రాయితీపై ఇవ్వాలని, విత్తనాలు ఎరువులు రాయితీపై అందించాలన్నారు. కౌలు రైతులకు కౌలు కారులు అందించి బ్యాంకుల ద్వారా పంట రుణాలు అందించాలన్నారు.సిపిఐ కార్యదర్శి కె కోటేశ్వరరావు మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి, నిర్వాసితులకు ఇవ్వాల్సిన పరిహారం వెంటనే అందించాలని, అదనంగా పండించిన పొగాకుకు పన్ను విధించకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. వివిధ సమస్యలపై వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఏపీ రై సంఘం అధ్యక్షులు సిగినం వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు ఏ శ్రీను, కే గురవారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, సిహెచ్ పెద్ద సిద్దయ్య, వెలుగొండయ్య, కడెం కొండలు పాల్గొన్నారు.





## పాఠశాలలకు విద్యార్థి కిట్ల సామాగ్రి పంపిణీ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రభుత్వ పాఠ శాలల్లో చదువుతున్న విద్యార్థులకు నూతన విద్యా సంవత్సరం సందర్భంగా విద్యార్థికిట్లు పంపిణీని గురువారం స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఇఓలు ఆర్.కొండారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు బుక్స్‌ను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు అందించారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ నూతన విద్యాసం వత్సరం ప్రారంభం రోజున విద్యార్థికిట్లు అందించినట్లు అదేవిధంగా మండల కేంద్రానికి ఏకరూప దుస్తులు బూట్లు వచ్చినట్లు విద్యార్థులకు సంబంధించి విద్యాకిట్లు సామగ్రి పూర్తిగా వచ్చినట్లు వచ్చిన వెంటనే విద్యార్థులకు అందించాలని అదేవిధంగా పాఠశాలల్లో విద్యాభివృద్ధికి ఉపాధ్యాయ సిబ్బంది ప్రత్యేక కృషిచేయాలని అన్నారు. అదేవిధంగా స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఐరన్ పోలిక్ మాత్రలు వేసినట్లు ఎంఇఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ ఆర్.కొండారెడ్డి, ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, యంఐయస్ కోఆర్డినేటర్ దీప్తి, సీఆర్పీలు సతీష్, రవణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బైరెడ్డి మేఘన జన్మదిన వేడుకలు

### - జన్మదిన వేడుకలలో వగ్గంపల్లి టిడిపి నేతలు



పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ వగ్గంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు బైరెడ్డి నాగార్జున రెడ్డి, వెంకటలత కుమార్తె మేఘన జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గురువారం సాయంత్రం ఒంగోలులోని నిర్మల నగర్‌లో జన్మదిన వేడుకలు నిర్వహించారు. జన్మదిన వేడుకల కేకును చిన్నారి చేత కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకల కార్యక్రమంలో వగ్గంపల్లి పంచాయితీ టిడిపి నాయకులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తల్లి, తండ్రి దీవెన ఆశీస్సులతో చక్కగా చదివి గొప్పగా ఎదగాలని ఆకాంక్షించారు. బైరెడ్డి నాగార్జున రెడ్డి కుమార్తె మేఘనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో సూర్య రిపోర్టర్ ఉప్పుగండ్ల రమేష్, గుమ్మలంపాడు టిడిపి సీనియర్ నాయకులు రావి నాగార్జున చౌదరి, ఎలికా నాగశేషులు, తెలుగు యువత గ్రామ కమిటీ అధ్యక్షులు గుమ్మలంపాటి ప్రసాద్ పాల్గొని చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ కవాతు సభను జయప్రదం చేయాలి

మరిపూడి, మేజర్ న్యూస్ : వరంగల్ లో జులై 7న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ కవాతు సభను జయప్రదం చేయాలని మార్కాపురం నియోజకవర్గ ఎం ఎస్ పి ఇన్చార్జి పందిటి కాశీరావు మాదిగ కోరారు, గురువారం పొదిలిలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు,ఈ కార్యక్రమంలో మార్కాపురం మండలం ఎం ఎస్ పి నాయకులు సింగిపోగు పోలయ్య మాదిగ సింగిపోగు శ్యామ్ మాదిగ పొదిలి మండలం ఎంఆర్పిఎస్ ఎంఎస్పి నాయకులు ఆదిమూలపు రవి మాదిగ,గంగవరపు నాగులు మాదిగ ,పందిటి రవీంద్ర మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు,రివార్డులు అందుకున్న పొదిలి ఎస్సై కోటయ్య



పొదిలి,మేజర్ న్యూస్ :ఈ ఏడాది లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో విధులతో పాటు శాంతిభద్రతల నిర్వహణ పటిష్టంగా అమలు చేసినందుకు గుర్తింపుగా ఎస్పీ గదుడ్ సుమిత్ చేతుల మీదుగా రెండు ప్రశాంసా పత్రాలు, రివార్డును గురువారం అందుకున్నారు. ఎలాంటి రాజీ లేకుండా మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రజలతో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు శాంతి భద్రతల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజలకు పలు సూచనలు చేస్తూ పొదిలి మండలంలో ఎలక్షన్ ప్రక్రియను ప్రశాంతంగా జరిగే విధంగా చూసినందుకు జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి రివార్డును ప్రకటించడం జరిగింది. అదేవిధంగా 2017 వ సంవత్సరంలో అర్థవీడు పోలీస్ స్టేషన్లో పాపినేని పల్లి గ్రామంలో జరిగిన మర్డర్ కేసులో కేసు నమోదు చేసి దర్యాప్తు అధికారికి సహకరించిన విషయంలో ఆ కేసులో ముద్దాయికి జీవిత ఖైదు పడినది. ఆ కేసులో దర్యాప్తు అధికారికి సహకరించి ముద్దాయికి జీవిత ఖైదీపడటం లో ముఖ్య పాత్ర పోషించిన అప్పటి అర్థవీడు ఎస్ఐ గారైన జి. కోటయ్య ను ప్రకాశం జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన సేవలను పొదిలి ప్రజలు అభినందించారు.

## సుచరిత కుటుంబాన్ని ఆదుకోవాలి

చీరాల రూరల్, మేజర్ న్యూస్: గంజాయి బానిసల చేతిలో అత్యాచారం చేయబడి హత్య కావించబడిర పౌజుల సుచరిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని హైమా హాస్పటల్ అధినేత డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు అన్నారు. స్థానిక సీనియర్ సిటిజన్ కార్యాలయంలో గురువారం ఊటుకూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఐక్య కార్యాచరణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కార్యదర్శి బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ సుచరిత చెల్లికి తక్షణమే ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, ఆమె కుటుంబానికి ప్రభుత్వ స్థలం ముంజూరు చేసి ఇళ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. నింధితులకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి తక్షణమే శిక్ష విధించాలని కోరారు. ఇటువంటి సంఘటనలు సమాజంలో జరగకుండా నింధితులకు కఠిన శిక్ష వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చుండూరు వాసు, మేడా వెంకటరావు, అచ్యుతుని బాబురావు, గాదె హరిహరరావు, సింహాద్రి యలమందారెడ్డి, సూర్య ప్రకాష్ రావు, బక్క జయరామిరెడ్డి, శీలం వెంకటేశ్వర్లు, మాచర్ల మోహానరావు, బీరక పరమేష్, రామేశ్వర కుమార్, పి కొండయ్య, మణిబాబు తదితర ప్రజా సంఘాల వారున్నారు.

## క్రమం తప్పకుండా మందులు వాడాలి



చీరాల, మేజర్ న్యూస్: హెచ్ఐవి బాధితులు క్రమం తప్పకుండా మందులు వాడాలని మాజి మంత్రి జాగర్లమూడి పద్మావతి మరియు సీపీఎం క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ భాష సూచించారు. స్థానిక మహిళా మండలిలో గురువారం ఆశారేఖా మహిళా మండలి ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధి బాధితులకు పౌష్టికాహారం మరియు న్యూట్రీషియన్ అందజేశారు. ఈ సందర్భంగా జాగర్లమూడి పద్మావతి మాట్లాడుతూ మహిళా మండలి తరఫునా ఎయిడ్స్ వ్యాధి బాధితులకు సహాయం అందుతూనే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు పీడీ డి శ్రీనివాసరెడ్డి, సీబీఓ ప్రెసిడెంట్ ఎన్ నాగేంద్రమ్మ, పార్వతి, చిన్ని, జయమ్మ, ఐటీ ప్రాజెక్టు మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.